నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
23 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

- టీడీపీ హయాంలో పేదలకు 4480 ఇళ్లు మంజూరు
- శరవేగంగా పనులు.. వైసీపీ వచ్చేనాటికి 60 నుంచి 80 శాతం పూర్తి
- ప్రభుత్వ ఆదేశాలు, బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆపేసిన కాంట్రాక్టర్లు
- సుమారు రెండేళ్లపాటు కదలిక లేని వైనం
- లబ్ధిదారుల ఆందోళనలతో ఇళ్ల పనులు పునఃప్రారంభం
- ఇప్పటికీ పూర్తికాని మౌలిక వసతుల పనులు
- సొంతగూడు కోసం లబ్ధిదారులు నిరీక్షణ



## పిడుగురాళ్ల టిడ్కో ఇళ్లకు
# మోక్షమెన్నడో!




**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్**
పేదలకు టిడ్కో ఇళ్లను అందించాలన్న లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం పని మొదలెట్టింది. గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం లో 4,480 గృహాలు మంజూరు అయ్యాయి. ఎలక్షన్ నాటికి 60% గృహాలు గృహప్రవేశానికి సిద్ధం చేశారు. మిగిలిన 30 శాతం గృహాలు 80% పూర్తయ్యాయి. మిగతా 10 శాతం గృహాలు. 50% పనులు పూర్తయినాయి."టిడ్కో ఇళ్లను ఈ నెల మూడో వారంలో పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం అని ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ ఈ ఏడాది ఏప్రిల్ ఆరో తేదీన విలేఖరులతో అన్న మాటలు. వాస్తవంలోకి వస్తే.. పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఇతరచోట్ల రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. కాని పిడుగురాళ్ల టిడ్కో ఇళ్ల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం రెండున్నరేళ్ల నుంచి ఇదిగో... అదిగో... అంటూ ప్రకటనలు చేస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇళ్లన్నీ ఎప్పటికి పూర్తవుతాయి? లబ్ధిదారులకు ఎప్పుడు పంపిణీ చేస్తారు? అని అధికారులను అడిగితే.. స్పష్టమైన సమాధానాలు చెప్పలేకపోతున్నారు. దీంతో సొంతింటి కలను సాకారం చేసుకోవడానికి ఇంకెంతకాలం వేచిచూడాలోనని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఫ్లాట్‌కు సబ్సిడీపోను రూ.3.65 లక్షల చొప్పున బ్యాంకుల నుంచి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయించారు. వైసీపీ అధికారంలోకి వచ్చే వరకు శరవేగంగా జరిగిన పనులు.. తరువాత ప్రభుత్వం మారడంతో ఒక్కసారిగా **మిగతా 3వ పేజీలో**

## గురజాల సీటుపై
# మళ్లీ జంగా..!?

- నేను రంగంలో ఉంటున్నా.. సిద్ధం కండి
- స్నేహితులకు తేల్చి చెప్పిన జంగా
- 2019లో సీటు త్యాగం చేసిన వైనం
- నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేస్తున్న జంగా
- అందరివాడు, వివాదరహితుడిగా పేరు

**దాచేపల్లి -మేజర్ న్యూస్**
గురజాల రాజకీయం రంజుగా మారనుందా..? ఎన్నికల దగ్గర పడుతున్న కొలది నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు వైసీపీలో దుమారం రేగుతున్నట్లు కనిపిస్తోంది. వెనుక బడ్డ వర్గాలను వైసీపీకి దగ్గర చేసిన రాష్ట్ర స్థాయి బీసీ నేత, తన సున్నిత మనస్తత్వంతో అధికార, ప్రతిపక్ష పార్టీల్లో సైతం తనకంటూ మంచి ఇమేజ్ ను సంపాదించుకున్న బడుగు వర్గాల ఆశాజ్యోతిగా కీర్తింపబడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మళ్ళీ గురజాల సెగ్మెంట్లో పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ విషయం అధిష్టానం పెద్దలతో చెప్పినట్లుగా సమాచారం. నేను నిలబడుతున్నాను.. మీరు కూడా సిద్ధం కండి.. అని తన సన్నిహితులతో చెప్పినట్లుగా తెలిసింది. తన 40 ఏళ్ల **మిగతా 3వ పేజీలో**



# పార్టీలకతీతంగా నగరాభివృద్ధి
## మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
కుల మత పార్టీలకతీతంగా గుంటూరు నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 18వ డివిజన్ లోని ఆర్ అగ్రహారంలోని ఏడుగొందుల సందు మరియు పట్నంబజార్ల యందు సుమారు 66 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు మరియు సి.సి డ్రైన్లు నిర్మించుటకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ యం.యల్.ఏ మద్దాలి గిరిధర్‌తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని 18వ డివిజన్ లోని ఆర్ అగ్రహారంలోని పట్నం బజార్ నందు మరియు ఏడుగొందుల నందు సి.సి రోడ్లు మరియు డ్రైన్లు నిర్మించుటకు శంకుస్తాపన **మిగతా 3వ పేజీలో**



# గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి

**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గుంటూరు పశ్చిమ మండలం చల్లావారిపాలెం గ్రామంలో నవంబర్ 24 వ తేదిన నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభా కార్యక్రమంలో పాల్గొంటున్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ నవంబర్ 24 వ తేది జిల్లా పర్యటన సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, **మిగతా 3వ పేజీలో**

## రెండేళ్ల పాపకు రూ 25 వేలు ఆర్థిక సాయం అందజేత



సత్తెనపల్లిప్రతినిధి, మేజర్‌న్యూస్: ప్రకా శంజిల్లా, చీమ కుర్తి మండలం, పల్లమల్లి గ్రామానికి చెందిన వల్లెపు రోజా అనే మహిళకి భర్త చనిపోయారు. ఆమెకు ముగ్గు రు పిల్లలు. రెండవ కుమార్తె వల్లెపు గ్రీష్మతి (2) అనే బాలికకు కుడి కంటి లో కాన్సర్ వచ్చింది. ( రెటినో బ్లాస్టోమా). ఈ పాపకి ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పటల్ వా ళ్ళు ఉచితంగా ఆపరేషన్ చేశారు. కొమోథెరఫీ వైద్య అవసరాల కోసం 25 వేలు నగదు అవసరం కాగా, పల్నాడు జిల్లా, ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామా నికి చెందిన బొమ్మిశెట్టి మహంకాళరావు (ఎన్‌ఆర్‌ఐ - లండన్) వెంటనే స్పందించి ఆ డబ్బులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ ఆర్థిక సహాయాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ చేతులు మీదుగా పాప కుటుంబానికి బుధవారం అందించటం జరిగింది. కలెక్టర్ ఈ సందర్భంగా దాత బొమ్మిశెట్టి మహంకాళి రావు ను అభినందించారు. కాగా రోజా కుటుంబానికి తదుపరి ఏదైనా అవసరమైతే సాయం చేస్తానని మహంకాళ రావు చెప్పారు. ఈ కార్యక్రంలో ఎల్వి ప్రసాద్ ఐ హాస్పటల్ సిబ్బంది మహేష్, సత్యనా రాయణ, ఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు తోటా ఆంజనేయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు అందించిన: ఎమ్మెల్యే



దుర్గి,మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు వరికపూడిశెల ఎత్తిపోతల పనుల ప్రారంభించిన అనంతరం హెలిప్యా డ్ వద్ద నిర్వహించిన స్పందన కార్యక్రమములో మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగొప్పుల గ్రామానికి చెందిన కరీముల్ల కుమార్తె సయ్యద్ జాస్మిన్ తలసే మియా వ్యాదితో బాధపడుతున్న విషయం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి దృష్టికి తీసుకెళ్లారు, ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ గారు తక్షణ సాయం కింద ?1,00,000/- చెక్కును పంపించారు, లక్ష రూపాయల చెక్కును కుటుంబ సభ్యులు అందజేసిన శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వై.యస్.అర్.సి.పి అధ్యక్షులు పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు.

## ఫిట్ జి పోటీల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ



వినుకొండ, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి ఫిట్ జి సంస్థ ఆధ్వర్యంలో గత నెల అక్టోబర్ 29వ తేదీన నిర్వహి ంచిన పోటీలలో గీతమ్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కన బరిచారు. 10వ తరగతిలో శ్రీలేఖ, లీలాసాగర్, అఖిల్ , యశ్వంత్ 9వ తరగతి నుండి హరినాగవర్ధన్ కీర్తన మేఘనా రెడ్డి 8వ తరగతి నుండి యశస్విని జగన్మోహన్ రెడ్డి మణికంఠ 7వ తరగతి నుండి షోయబ్ ఆన్సర్ వర్షిత, సాయి సుదీప్తి, 6వ తరగతి నుండి యస్విత, షారుఖ్, ఇష్రత్, దుష్యంత్ , 5వ తరగతి నుండి ప్రతీక్, చేతన్, వెలుగొండా రెడ్డి లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫిట్ జి స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎం. కృష్ణవేణి తెలియజేశారు. జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి అభినందించారు.

# ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద అంగనవాడీ నిరసన దీక్ష



వినుకొండ, మేజర్‌న్యూస్: వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద బుధవారం నిరసన దీక్ష కార్యక్రమానికి అంగనవాడి కార్యకర్తలు వినుకొండ టౌన్, నూజెండ్ల, వినుకొండ మండలం, సేవల్యాపురం పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి సిఐటియు జిల్లా అధ్యక్షుడు హనుమం త రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ లకు వేతనాల పెంపు గ్రాడ్యుటి పెన్షన్ అమలు ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి నిర్వహించే నిరవధిక సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు అలానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది వేతనాలు పెంచాలని వేతనాల పెంపు గ్రాటివిటీ అమలు తదితర సమస్యలు అనే కమార్లు విజ్ఞప్తి చేశామని మార్చి 23వ తేదీ న శాసన మండలిలో ఐసిడిఎస్ మంత్రి అంగన వాడి యూనియన్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదు అక్టోబర్ 9వ తేదీన అధికారులతో జరిగిన చర్చల లో కూడా అంగన్వాడీల సమస్యలు పరి ష్కారం కాలేదు ఈ నేపథ్యంలో క్రింది కోరికల పరిష్కారం కోసం 2023 డిసెం బర్ 8 నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేయాలని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, అనుబంధ అంగనవాడి యూనియన్లు నిర్ణయించాయి కావున డిసె ంబర్ 8 నుండి నిరవధిక సమ్మె ఈ లోగా వివిధ రూపాలలో ఆందోళన కార్య క్రమా లు నిర్వహిస్తున్నాము ఇందులో భాగంగా సమ్మె నోటీసు ఇస్తున్నాము ఈ సందర్భ ంగా కొన్ని డిమాండ్స్ ను చెబుతూ మరి యు అంగనవాడి జిల్లా ట్రెజరర్ ఏఎల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ ఎలక్షన్ కంటే ముందు ఇచ్చిన హామీని అంగ న్వాడీలకు తెలంగాణ కన్నా అదనం గా వేతనాలు పెంచాలి. ఈ కార్యక్రమంలో వినుకొండ టౌన్ కార్యదర్శి బొంకూరు. వెంకటేశ్వర్లు , ఆంజనేయులు, అలానే అంగనవాడి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు జి. పద్మ బి. శ్రీదేవి సెక్రెటర్స్ లీడర్స్ టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# కనుల పండువగా విగ్రహ ప్రతిష్ఠ



రెంటచింతల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రెంటాల గ్రామంలోని అభయాం జనేయ స్వామి ఆలయంలో నూతన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.వేద పండితులు మారేపల్లి వెంకటర మణాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో విష్వక్సేన పూజ,పుణ్యాహవ చనం,కంకణ ధారణ, మండపారాధన,స్వామివారికి పంచామృతాభిషే కాలు,వాస్తు హెూమం తదితర పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అర్చకులు పూరిమెట్ల శేషభట్టాచార్యులు,గొట్టిపాళ్ళ కృష్ణమాచార్యు లు,మోహన శర్మ,ఎం.నారాయణశర్మలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి పాల్గొనగా వేద పండితులు ఆయనకు ఆంజనే యస్వామి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ జరిగింది. విగ్రహ ప్రతిష్ఠ మహో త్సవ కార్యక్రమంలో ఎంపీపీ చౌడేశ్వరి, మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, మద్దిరాల కృష్ణారెడ్డి మోర్తల ఉమా, పూజల రామయ్య , పాతపాటి పిచ్చిరెడ్డి, వైఎస్‌ఆర్సిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ



వినుకొండ, మేజర్‌న్యూస్: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాల మినీ మేనిఫెస్టో ను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు సోమవారం 15వ వార్డులోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. అనంతరం యూనిట్ ఇంచార్జ్ షేక్ జానీ స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరాలుగా వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్నటువంటి బాధలు వర్ణనాతీతం అన్నారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం, దాడులు చేయడం సర్వసాధా రణమై పోయింది అన్నారు.ఈ కార్యక్రమంలో 15 వార్డు ప్రెసి డెంట్ బత్తుల వెంకట్రావు, బాండ్ ట్రైలర్ మహిళా నాయకురాలు తుమ్మ వెంకట కోటమ్మ పాల్గొన్నారు.

# సకాలంలో 3వ విడత రీ సర్వే నిర్వహించాలి

రెంటచింతల, మేజర్‌న్యూస్: క్షేత్రస్థాయిలో జరుగుతున్న మూడో విడత రీ సర్వే పనులు వేగవంతం చేసి సకాలంలో విలేజ్ సర్వేయర్ లాగిన్ లో అప్లోడ్ చేయాలని గురజాల ఆర్డీవో జి.వెంకట రమాకాంతరెడ్డి ఆదేశించారు. బుధ వారం ఆయన మండలంలోని మిట్టగుడి పాడు, దామెరపాడు, రెంటాల గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వేలో ఎటు వంటి పొరపాట్లు,అపోహలకు ఆస్కారం లేకుండా ఉండేందుకై సంబంధిత భూ యజమానిని తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకొని పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రీ సర్వే పనుల తీరు తెన్నులు కంప్యూటర్ లో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఆర్డీఓ వెంట తహసీల్దార్ పుల్లారావు,డీఐఓఎస్ జయరాజ్, మండల సర్వేయర్ సుధాకర్ పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## "బర్రెలక్క శిరీష" తమ్ముడు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: తెలంగాణ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థి "బర్రెలక్క శిరీష" ఆమె తమ్ముడు పై జరిగిన దాడిని జై భీమ్ రావు భారత్ పార్టీ(జీబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షు డు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ తీవ్రంగా ఖం డించారు. బుధవారం సత్తెనపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతీయులై ఉండి 18 సంవత్సరాలు నిండి, ఓటు ఉన్నా ప్రతి ఒక్కరూ పోటీ చేసే అధికారాన్ని రాజ్యా ంగం కల్పించిందన్నారు. ఆ హక్కుతో దగా పడిన యువతి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడితే ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోవాలే కానీ బెదిరింపులు, డబ్బులు ఆశా చూపటం, దాడులకు తెగబడటం సమంజసం కాదని హిత వు పలికారు. ప్రచారంలో ఆమెకు ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, మహిళలు, వృద్ధులు, యువతల నుంచి వస్తున్న మద్దతును ఓర్వలేకే దాడులకు తెగ పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి దాడి కి పాల్పడిన వారిని గుర్తించి వారి పైన కఠిన చర్యలు తీసు కోని శిరీష, కుటుంబ సభ్యులకు టూ ప్లస్ టు భద్రత కల్పి ంచాలని ఆయనడి మాండ్ చేశారు.

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి



నూజెండ్ల, మేజర్‌న్యూస్:పల్నాడు జిల్లా,వినుకొండ నియోజకవర్గం ఐనవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా ఛార్జ్ తీసుకున్న లక్ష్మీనారాయణరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రమణారావు, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు యాదాల వెంకటేష్,వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆసా మనోహర్,జనసేన పార్టీ బిసి నాయకులు తుమ్మా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవస్థానం నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: 2024 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునా యుడు, మంగళగిరి శాసనసభ్యులుగా, మంత్రిగా నారా లోకేష్, సత్తెనపల్లి శాసనసభ్యులుగా, మంత్రిగా కన్నా లక్ష్మీనారాయణ అసెంబ్లీలో అడుగు పెట్టాలని కోరుకుం టూ..సత్తెనపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం నుండి శ్రీశైల దేవస్థానం వరకు తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర చేపట్టారు. మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఈ పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పాదయాత్ర పూర్తి విజయవంతం కావాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి పూజల చిన్న వెంకట కోటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు మక్క పాటి రామచంద్రరావు, డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమా ర్, మార్కెట్ రాజు, లేబాకుల బ్రహ్మయ్య, పోట్ల ఆంజనే యులు, జానీ బాబు, పచ్చా సుధీర్, పీలా సాంబశివరావు, శ్రీను, నరిశేటి తాండవ కృష్ణ, బండారు నాగరాజు, యర్రా వెంకటేశ్వరరావు, కోయా లక్ష్మయ్య, తెలుగు యు వత నాయకులు ముత్తినేని నరేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రాంతాన్ని సందర్శించిన ముస్లిం పెద్దలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో ఎంతో చారిత్రాత్మకమైన నగరంపాలెం ఈద్గాను కూలగొట్టి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని గత కొన్ని రోజులుగా ప్రతి పక్షాలు, సోషల్ మీడియాలో వాస్తవానికి విరుద్ధంగా ప్రచారం చేయడం తగదని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్, జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని ముస్లిం పెద్దలతో ఈద్గా ప్రాంతానికి గురువారం సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు జిల్లా వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ మాట్లాడుతూ ప్రభుత్వ వక్ఫ్ బోర్డ్ లో ఈద్గాలు, మసీదులు, దర్గాలు వక్ఫ్ బోర్డ్ పరిధిలో ఉంటాయి అలాంటి గుంటూరు నగరంలో అత్యంత పురాతన సుమారుగా 100 సంవత్సరాల పైబడినా చారిత్రాత్మక కట్టడాల్లో ఒకటని అలాంటి ఈద్గాను కూలగొట్టి ప్రైవేటు వ్యక్తులకు స్థలం కేటాయిస్తారని ప్రచారం చేయడం వాస్తవంగా కాద... మా తాతల తరాల నుంచి రంజాన్ , బక్రీద్ ఇక్కడ నమాజ్లు మేము , గుంటూరు నగరంలోని లక్షలాది మంది ముస్లిం సోదరులు నమాజ్ చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది అలాంటి అల్లా ఆస్తిపై ప్రతిపక్షాలు ,సోషల్ మీడియాలో రాద్ధాంతం చేయడం మంచిది కాదు. ఇక్కడ అన్ని పార్టీలు చెందిన ముస్లిం నాయకులతోపాటు, ముస్లిం సోదరులందరూ వారు నమాజ్ చేసుకోవడం జరుగుతుంది కాబట్టి దీని రాజకీయం చేయొద్దు ఈద్గా విషయంలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ముస్లిం మత పెద్దలతో , వక్ఫ్ బోర్డ్ ప్రభుత్వ అధికారులతో సంప్రదించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఏ ఒక్కరు నిర్ణయం తీసుకుంటే జరగదు ఇది పూర్తిగా అవాస్తవం. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈద్గా గోడ చాలా పటిష్టంగా ఉంది నేను, నా భావితరాల వారు కూడా పండగలకు నమాజ్ చేసుకునే విధంగా పటిష్టంగా ఉంది. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఎల్ఐసి వలి, మార్కెట్ జానీ ,మౌలాలి యాసిన్ పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా గుంటూరు నగరాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

చేశామన్నారు. ఇప్పటికే 18వ డివిజన్ నందు 80 శాతం అభివృద్ధి పనులు నిర్వహించుట జరిగిందన్నారు. నగరంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కుల మత మరియు పార్టీలకతీతంగా ప్రాధాన్యతా క్రమంలో వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలియచేశారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేద ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియచేశారు. గుంటూరు నగరాభివృద్ధికి గౌరవ యం.యల్.ఎ లు, యం.యల్.సి లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రాయాల మేరకు పనులు నిర్వహిస్తామమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గుంటూరు నగరాభివృద్ధికి పార్టీలకతీతంగా కట్టుబడి ఉన్నామని, ప్రస్తుతం గుంటూరు నగరంతో పాటు మరియు నగర పాలక సంస్థ విలీన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలియచేశారు. 18 వ డివిజన్ నందు ఇప్పటికే 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుట పూర్తయ్యిందని, అంతేకాక రామనామక్షేత్రం ప్రధాన రహదారి నాలుగు రోడ్లుగా విస్తరించి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుట జరిగిందని తలియచేశారు. అలాగే అభివృద్ధి పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టు సంస్థ వారు టెండర్ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేయాలని, అధికారులు అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకట రమణ,గేదెల నాగరంగమణి రమేష్,సాదు ఉమామహేశ్వరి రాజేష్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, స్థానిక వై.సి.పి నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారితో కలసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 2 వ తేదిన గుంటూరు పశ్చిమ మండలం చల్లావారిపాలెంలో జరిగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ గారు పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. సభా వేదిక ఏర్పాటు, షామియానా, కుర్చీలు, బారికేట్లు, త్రాగునీరు సౌకర్యం, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలన్నారు. సభా వేదిక పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సజావుగా చేపట్టాలన్నారు. కార్యక్రమానికి అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుచ్ఛక్తి సరఫరా ఉండేటట్లు చర్యలు గైకొనాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ప్రముఖులు, అధికారులు, ప్రజలు పాల్గొంటున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. చంద్ర శేఖర్ రావు, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, ఆర్డిఓ పి. శ్రీఖర్, జెడ్పి సిఈఓ జె. మోహన్ రావు, డిటీసి కరీం, డిపిఓ కె. శ్రీదేవి, డిఈఓ శైలజ, డియం అండ్ హెచ్ ఓ డా. శ్రావణ బాబు, డీడీ సోషల్ వెల్ఫేర్ మధు సూధన రావు, డీఎస్పీ మహబూబ్ బాషా, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్.ఇ ఇరిగేషన్ ఉమామహేశ్వరరావు, డీటీడబ్ల్యుఓ ప్రభాకర రెడ్డి తదితర జిల్లా అధికారులు

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో ఓటర్ల జాబితాలో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీలు (పీఎస్ఈ),డెమాగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు (డీఎస్ఈ)లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే పరిశీలించి, పరిష్కరించటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డాక్టరు తాతా సేవా కుమార్ (రాష్ట్ర స్పోక్స్ పర్సన్) బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరుతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఇన్ చార్జ్), భారతీయ జనతా పార్టీ తరుపున రాచుమల్లు భాస్కరరావు (జిల్లా జనరల్ సెక్రటరీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) తరుపున వై కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ ( జిల్లా ప్రదాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగుదేశం పార్టీ తరుపున కె శివరామయ్య (కార్యాలయ సెక్రటరీ), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్తోట జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఉన్న ఎన్నికల సంఘం ఇచ్చిన పీఎస్ఈ, డీఎస్ఈ వివరాల ప్రకారం ఓటరు నమోదు అధికారులు (ఈఆర్వోలు) ఫార్మేట్ ఏ ను జనరేట్ చేసి రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత ఓటరు ఇంటికి పంపటం జరుగుతుందన్నారు. ఒక వ్యక్తి ఐదు కంటే ఎక్కువ ఫారం 7లు నమోదు చేస్తే అలాంటి క్లైమ్స్ ను త్రిసభ్య కమిటీ స్వయంగా పరిశీలించి ఓటరు నమోదు అధికారికి క్లెయిమ్ ఎవరిపై పెట్టబడినదో వారి సాధారణ నివాస పరిస్థితులు పరిశీలించి నివేదిక సమర్పిస్తారు. త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఓటరు నమోదు అధికారి ఫారం -7 క్లెయిమ్ పెట్టిన వారికి మరియు ఎవరి పేరు తొలగించవలెనో వారికి నోటీసులు ఇచ్చి విచారిస్తారు. తదుపరి విచారణలో ఓటర్లు స్థానికంగా సంబంధిత డోర్ నంబర్లో ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా అర్హులైన ఓటర్లను తొలగింపుకు ఫారం 7లు దరఖాస్తులు చేసే వారిపై ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె లక్ష్మీ శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఎలక్షన్ సెల్ ఫిర్యాదుల నోడల్ అధికారి, జిల్లా చేనేత జౌళిశాఖ ఏడీ వనజ,ఏఈఆర్వోలు తహశీల్దారులు రవిబాబు, ఫణీంద్రకుమార్, సిద్ధార్ధ, డిప్యూటీ కమిషనరు బి శ్రీనివాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ కళ్యాణి పాల్గొన్నారు.

# గురజాల సీటుపై మళ్లీ "జంగా"..!?

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రస్థానాన్ని గురజాల నియోజకవర్గంలోనే కొనసాగించిన జంగా రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసి నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చూరగొ న్నాడు. ఈ నేపథ్యంలో వైసిపి ఆవిర్భావంలో కీలక భూమిక పోషించిన జంగా కృష్ణమూర్తి పార్టీ బలపటానికి అనేక విధాలుగా కృషి చేశారు. 2014 లో వైసిపి తరపున పోటీ చేసినప్పటికీ కొన్ని సామాజిక వర్గాలన్నీ దూరం పెట్టాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే 2019లో గురజాల సీటును కాసు మహేష్ రెడ్డికి ఇస్తున్నామని జగన్ చెప్పటం, ఆ తర్వాత జంగాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం జరిగింది. 2019లో కాసు మహేష్ రెడ్డి గెలుపులో కీలక భూమిక పోషించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే జీవనాడి**

కార్మికుడిగా, యూనియన్ నేతగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన జంగా కృష్ణమూర్తి సర్పంచ్ గా ప్రజా సమస్యల జీవనాడిగా మారారు. గురజాల నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఏ పార్టీ బీసీ వర్గానికి గురజాల టిక్కెట్ ఇవ్వలేదు. అప్పటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 1999లో జంగా రూపంలో బీసీ కార్డు ప్రయోగంతో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ,2004లో సైతం అదే ఫలితాన్ని పొందింది. అప్పటి నుంచి గురజాల నియోజకవర్గం బీసీ నియోజకవర్గంగా పేరు పొందింది.అయితే బీసీ సామాజిక కోణాన్ని రుచించని అన్ని సామాజిక వర్గాల్లో ఉన్న కొందరు జంగాను వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో 2009లో జంగా కృష్ణమూర్తికి టికెట్ టికెట్ లేకుండా చేసి అదే సామాజిక వర్గానికి చెందిన వేరొకరిని తీసుకువచ్చి కాంగ్రెస్ అట్టర్ ఫ్లాప్ అయ్యింది .2009 తర్వాత అనేక రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈక్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మృతి తర్వాత కృంగిపోయిన జంగా, వైయస్ తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గురజాల నియోజకవర్గం నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబం పై మీద ఉన్న అభిమానాన్ని చూసిన జగన్మోహన్ రెడ్డి పార్టీ ఆవిర్భావంలో జంగాకు తగిన స్థానం కల్పించారు. అయితే రాజకీయాలు ఎప్పుడు ఒకే విధంగా ఉండవు కదా.. ? అనేక ఆరోపణలతో జగన్మోహన్ రెడ్డిని జైలుకు పంపించినప్పటికీ గుంటూరు జిల్లాలో వైసిపి నీ బలోపేతం చేయడంలో తీవ్ర కృషి చేశారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తిరుగుతూనే, నియోజకవర్గంలో తదేక దృష్టి ఉండేది. ఇక్కడి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎన్నో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేశారు. షర్మిల పాదయాత్ర జయప్రదంగా నిర్వహించడంలోనూ కీలక పాత్ర పోషించారు.

**జగన్ మాటకు కట్టుబడ్డ జంగా**

2019 ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం నుంచి కాసు మహేష్ రెడ్డి నిలబెడుతున్నట్లు దీనికి మీ సపోర్ట్ కావాలి అని జగన్ మోహన్ రెడ్డి అడిగినప్పుడు నీ నిర్ణయమే శిరోధార్యం అంటూ సీటు ను త్యాగం చేశారు. అప్పటినుండి అంటే 2017 నుంచి జగన్మోహన్ రెడ్డి కాసు మహేష్ రెడ్డికి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పారు. ఆ సమయంలో నరసరావుపేట లో జరిగిన బహిరంగ సభలో పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో జంగాను చట్టసభల్లోకి తీసుకువచ్చి నా పక్కన కూర్చోపెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోగా ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గడచిన ఐదు లేదా ఆరేళ్లలో ఆయనకు ఏదో పదవి వస్తుందని ఆయనను నమ్ముకున్న నాయకులకు నిరాశ మిగిలింది. ఈ నేపథ్యంలో తను నమ్ముకున్న వాళ్లు నట్టేట మునగడం ఇష్టం లేక అనేకమార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. రానున్న ఎన్నికల్లో గురజాల నుంచి నాకు అవకాశం కల్పించాలని కూడా కోరినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఈసారి టిక్కెట్టు నాకే వస్తుందన్న ధీ మాను ఆయన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తన వర్గీయులను కూడా సిద్ధం కమ్మనట్లుగా సమాచారం అందుతుంది. కాగా, మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేసి గురజాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు .అది కాక గత ఆరు నెలలుగా ఆయన నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరుగుతూ ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకుంటూ ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంట్లో జరుగుతున్న కార్యక్రమాలకు హాజరవుతూ నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతున్నారు.

# పిడుగురాళ్ల టిడ్కో ఇళ్లకు మోక్షమెన్నడో!

(మొదటి పేజీ తరువాయి)

ఆగిపోయాయి. అప్పటికే పనులన్నీ పూర్తయి, నివాసానికి అనువుగా వున్న ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకుండా వృథాగా వుంచేసింది వైసీపీ ప్రభుత్వం. పట్టణంలో జానపాడు రోడ్డు రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా రోడ్డుకు ఇరువైపులా పేదలు నివాసముంటున్న గృహాలను అధికారులు తొలగించారు. లబ్ధిదారులు ఆందోళనతో ఎట్టకేలకు స్పందించి టిడ్కో ఇళ్ల నిర్మాణ పనుల పునఃప్రారంభానికి వైసీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని లబ్ధిదారులకు చెబుతున్నారు.అయినా ఇప్పటికీ కొలిక్కిరాలేదు. మౌలిక వసతులు కల్పించే సమయానికి వైసీపీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఎక్కడ పనులు అక్కడ ఆపేశారు. రెండేళ్ల పాటు టిడ్కో ఇళ్ల ఊసెత్తలేదు. దీంతో పలువురు లబ్ధిదారులు ఆందోళనలు చేయడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. టీడీపీ హయాంలో పూర్తయిన ఇళ్లకు వైసీపీ పార్టీ రంగులు వేసుకుంది. ప్రస్తుతం ఇక్కడ మౌలిక వసతుల పనులు నత్తనడకన సాగుతున్నాయి. పట్టణం నుండి టిడ్కో ఇళ్లకు రహదారి లేదు. న్యూ పిడుగురాళ్ల ( ఆర్ అండ్ ఆర్ సెంటర్) నుండి కిలోమీటర్ల దూరంలో టిడ్కో ఇల్లు ఉన్నా రోడ్డు మార్గం లేక చూడటానికి వెళుటకు కూడా ఇబ్బందికరంగా ఉన్న రహదారి. గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో చాలా మంది అర్హులు కాదంటూ వారి పట్టాలు రద్దు చేశారు. రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయలేదు. మెయిన్ రోడ్డును కలుపుతూ సీసీ రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉంది. గాల్లో కలిసిన జగన్ 'ఉచిత' హామీ.ఇళ్ల లబ్ధిదారులకు రూ.3.65 లక్షల చొప్పున బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయిస్తున్నారు. "మేము అధికారంలోకి వస్తే పేదలందరికీ ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇస్తాం" అని 2019 ఎన్నికల ప్రచార సమయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా వున్న జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని పలువురు లబ్ధిదారులు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ... సీఎం అయిన తరువాత మిగిలిన హామీల మాదిరిగానే దీనిని కూడా మరచిపోయారా? అని ప్రశ్నిస్తున్నారు.

**CHANGE OF NAME**

I, PATTAN IMRAM KHAN s/o Pattan Khasim R/o 10-51, Challavaripalem Guntur-522005, here by change my name to PATHAN IMRAN KHAN s/o Pattan Khasim, here after I will be known as PATHAN IMRAN KHAN to all purpose.

## చింతలపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్లు మరమ్మత్తులు



పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్: జానపాడు గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై బుధవారం చింతలపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. ప్రధాన రహదారిపై గుంటలు పడి ప్రయాణాలకు అసౌకర్యంగా మారింది. ఆప్రాంతంలో గతంలో పలువురు ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రధాన రహదారి మరమ్మత్తులపై అధికారులు,రాజకీయ నాయకులు చర్యలు చేపట్టకపోవడంతో చింతలపూడి శ్రీనివాసరావు స్పందించి ముందుగా అధికారులు, రాజకీయ నాయకులకు బహిరంగంగా వినతిపత్రాన్ని ప్రదర్శించారు. అంతేకాకుండా ప్రజలకు, అధికారులకు, అర్థమయ్యేలాగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసన వ్యక్తపరిచిన గాని అధికారులు స్పందించకపోవడంతో ఈనెల 20వ తేదీ వరకు ప్రధాన రహదారిపై మరమ్మత్తులు చేపట్టకపోతే తమ ట్రస్టు ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయిస్తామని ఆ పత్రంలో పేర్కొన్నారు. నేటి వరకు ఎవరూ ముందుకు రాకపోవడంతో బుధవారం చింతలపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టి వారే స్వయంగా దగ్గరుండి ఆ గుంటలు పూడ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అక్రమ మైనింగ్‌పై గళమెత్తిన టిడిపి,జనసేన

**వైసిపి అరాచకంతో రోడ్డున పడ్డ వడ్డెరలు**

**లీజులు ఒకచోట.. మైనింగ్ మరోచోట**

**మైనింగ్ ఏడికి వినతిపత్రం ఇచ్చిన టిడిపి జనసేన**







దాచేపల్లి మేజర్‌న్యూస్: టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను స్పీడ్ పెంచారు. ఇప్పటివరకు 'గుంతల ఆంధ్రప్రదేశ్ కి దారేది'అనే కార్యక్రమంతో గుంతల రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేసిన టిడిపి జనసేన నేతలు బుధవారం నుంచి అక్రమ మైనింగ్ పై దృష్టి సారించారు. భాగంగా మైనింగ్ చేస్తున్న ప్రాంతాలను పరిశీలించిన టిడిపి జనసేన నేతలు అక్కడ జరుగుతున్న అక్రమ తంతుపై అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు మైనింగ్ ఏడి సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. టిడిపి జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వర రావు మాట్లాడుతూ దశాబ్దాలుగా క్వారీని నమ్ముకొని జీవనం సాగిస్తున్న జీవన సాగిస్తున్న వారిని రోడ్డుపై పడేవిధంగా వైసిపి ప్రభుత్వం చేసింది అన్నారు. సొసైటీ పేరుతో ఇంగ్లీష్ తెచ్చుకొని జీవన సాగిస్తున్న తరుణంలో కొందరు స్వార్థ బుద్ధితో వీరికి బిల్లులు ఇవ్వకుండా సొంత క్వారీలు నడుపుకుంటున్నారని ఆరోపించారు. సొసైటీల ద్వారా నిధులు తెచ్చుకొని కొంతమంది స్వార్ధంతో వాటిని మూత వేసే దిష్టి చేర్చారన్నారు. గతంలో గతంలో తెలుగుదేశం పార్టీపై అనేక నిందలు మోపిన వైసిపి నేతలు ఇప్పుడు వారికి నీడ లేకుండా చేస్తున్నారన్నారు. కార్మికులు మాట్లాడుతూ తెచ్చుకొని అందరం కలిసి పని చేసుకుందామని చెప్పిన నేతలు మమ్మల్ని బయటికి నెట్టి వారు మాత్రమే చేసుకుంటున్నారని ఆరోపించారు. సొసైటీని కాదని 15 మంది లీజులు తెచ్చుకున్నారు. కార్మికులు ఎక్కువగా ఉన్న వడ్డెర సొసైటీ ద్వారా రాయి తీసుకోవాలి కానీ వీరిని కాదని వేరే వారి దగ్గర రాయి తీసుకుంటే పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఏమైనా వైసిపి ప్రభుత్వం చేసిన దుర్మార్గపు చర్య అన్నారు. కొంతమంది వైసిపి నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కార్మికులను రోడ్డున పడేశారని తెలుగుదేశం నేతలు వ్యాఖ్యానించారు. మల్లికార్జునరావు దుర్గారావు మాట్లాడుతూ లీజులు ఒక చోట ఉంటే తవ్వకాలు మరోచోట జరుగుతున్నాయన్నారు. ఇవి అధికారులకు కనిపించడం లేదన్నారు. అడ్డం పెట్టుకొని అక్రమ మైనింగ్ చేస్తున్న నేతలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, నర్రా పుల్లయ్య, తంగేళ్ళ శ్రీనివాసరావు, భాస్కర్ రావు, రుద్రాల అచ్చారావ్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ప్రమాదానికి గురైన విద్యార్థినికి జనసేన చేయూత



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఇటీవల భవనం పై నుండి కిందపడి ప్రమాదానికి గురైన పదవ తరగతి విద్యార్థిని బి. ఉమా మహేశ్వరి కుటుంబాన్ని బుధవారం జనసేన పార్టీ నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉండనున్నట్టు ఆ పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి,నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ తెలిపారు.అలాగే పట్టణంలోని ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని రాజా రమేష్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు వైద్యం ఖర్చుల నిమిత్తం రూ.11,000ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్బాషా, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, తులం శ్రీనివాసరావు, సాంబ, జానీ భాష, వెంకటస్వామి, స్వామి, సుభాని, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# దొంగే దొంగ.. దొంగ.. అని

## అరిచినట్లుంది సజ్జల వ్యవహారం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజల వ్యక్తిగత సమాచార చౌర్యంలో అడ్డంగా దొరికిన వైకాపా దొంగలే ఇప్పుడు దొంగ దొంగ అని అరుస్తున్నారంటూ జగన్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే 'అన్నమాట సజ్జల, వైకాపా తీరుకు అతికినట్లు సరిపోతుందని మండిపడ్డారు. పట్టణంలోని తన నివాసంలో బుధవారం ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. వాలంటీర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ఐప్యాక్ ద్వారా జగన్ ప్రభుత్వం ఏం చేస్తుందో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమని వ్యాఖ్యానించారు. ఇవాళ రాష్ట్రంలో ప్రజల పుట్టుమచ్చలు తప్ప అన్ని వివరాలు వైకాపా వాలంటీర్ల ద్వారా సేకరిస్తోందని అన్నారు. వాటి ఆధారంగా ప్రతి నియోజకవర్గంలో భారీగా ఓట్లు తొలగించారని, ఎంతోమందికి సంక్షేమ పథకాలు నిలిపివేశారని మండిపడ్డారు. డౌటా చౌర్యం, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం, హామీలపై సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.విపక్షాల మద్దతుదారులు, సానుభూతిపరులు, ఓట్లు వేలకొలదీ తొలగిస్తున్నారని.. భారీ సంఖ్యలో దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో వైకాపా చెప్పినట్లల్లా ఆడినందుకు అధికారులూ సస్పెండ్ అయ్యారని చెప్పారు. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. ఎన్నికల సంఘం వద్ద గుట్టలుగా ఫిర్యాదులు ఉన్నాయి. మరోవైపు ప్రజల వ్యక్తిగత సమాచారంతో పాటు వారి బ్యాంకు ఖాతాల వివరాలన్నీ కూడా జగన్ ఐప్యాక్ గుప్పిట్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంకుశ విధానాలతో ఇప్పటికే ప్రజల్లో పూర్తిగా వైకాపా ప్రభుత్వం గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది. ఏ సర్వే చూసినా ఓటమి సంకేతాలే భయపెడుతున్నాయి. అందుకు అనుగుణంగా సకల శాఖల మంత్రి సజ్జల చిలకపలుకులు వల్లెవేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారంటీతో వైకాపాకు ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు.

ఇకనైనా వైకాపా బ్యాచ్ తీరు మార్చుకోకపోతే వారు రాష్ట్ర రాజకీయాల నుంచి పూర్తిగా కనుమరుగు కావడం తథ్యమన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో జీవము గల దేవుని ప్రార్ధన మందిరము చర్చ్‌కి భూమి పూజ మరియు శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్ తురక కిషోర్ వార్డు కౌన్సిలర్ మంద సంతోష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ పూజలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని పండరిపురం వద్ద ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయం మండలి మహోత్సవంలో భాగంగా స్వామి వారి నగరోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు నాయకులు రాయని శ్రీనివాసరావు , పోపూరి లక్ష్మి , రవి శంకర్ , తుపాకుల అప్పారావు , రాచుమల్లు సూర్యారావు, తవ్వా చలపతిరావు, తావ్వా నాగమల్లేశ్వర రావు పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పంచారామాల సందర్శనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు:డిపో మేనేజర్ పిచ్చయ్య



మాచర్ల, మేజర్ న్యూస్: పవిత్ర కార్తీకమాసంలో ఒకేరోజులో పంచారామాల దర్శనం కొరకు భక్తులకు కార్తీక సోమవారాలలో ఒక రోజు యాత్రకు మాచర్ల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పిచ్చయ్య తెలిపారు.ఈనెల 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఈ సౌకర్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలోని అమరావతి, పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం, సామర్లకోట ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు.భక్తుల కోరిక మేరకు మాచర్ల నుండి కోటి సోమవారం, కార్తీక పౌర్ణమి, రోజు పంచారామ క్షేత్రముల దర్శనార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకున్న భక్తులు కార్తీకమాసంలో ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు మాచర్ల నుండి బస్సు బయలుదేరి మంగళవారం ఉదయం 6 గంటలకు తిరిగి మాచర్లకు చేరుకోనున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు.ఎక్స్ ప్రెస్ ఛార్జీ రూ 1200లు, సూపర్ లగ్జరీ ఛార్జి రూ 1600 లు చెల్లించాలని ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు 7382 801048, 7382895022, 7382895100 నంబర్లలో సంప్రదించవచ్చని అన్నారు.

# ఆశ్రమమునకు విరాళం అందజేసిన ప్రవాస ఆంధ్రులు డాక్టర్ చింతమనేని చౌదరి చింతమనేని నిర్మల



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలో నిర్మాణం అవుతున్న శ్రీ సద్గురు విమలానంద ఆశ్రమమునకు. చింతమనేని. అప్పమాంబ కుమారుడు ప్రవాసాంధ్రులు డాక్టర్ చింతమనేని పిచ్చయ్య చౌదరి, చింతమనేని నిర్మల దంపతులు తల్లిదండ్రుల పేరును 10 లక్షల రూపాయల విరాళం అందజేశారు. సమాజానికి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను. నెరవేర్చేందుకు తన శక్తి మేర భగవంతుడు ఇచ్చిన అవకాశం మేరకు మేలు చేయడమే తన కర్తవ్యం అన్నారు. . సమాజంలో నాతో పాటు నివసిస్తున్న ప్రజలకు సహాయం చేసే శక్తిని భగవంతుడు నాకు ఇవ్వడమే, భగవంతుడు నాకు ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నానని డాక్టర్ పిచ్చయ్య చౌదరి అన్నారు .సమాజానికి మనం ఏవిధంగా సహాయం చేస్తే, అది ప్రజలకు. సక్రమమైన రీతిలో అందుతుందో, ఆ దిశగా ముందుకు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుని ప్రజలకు సేవ చేయడం జరుగుతుందన్నారు. ఆశ్రమము నిర్మాణం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ,ప్రజలందరూ సమాజ ంను ఉపయోగించుకోవాలని డాక్టర్ పిచ్చయ్య చౌదరి సూచించారు .మనం మన సమాజానికి ఏమి అందిస్తామో సమాజం కూడా అదే మంచిని ప్రేమను మనకు అందించడం జరుగుతుందన్నారు. సమాజం ఆరోగ్యంగా ఉండేందుకు అందరికీ మంచి మనసు ఉండాలని డాక్టర్ పిచ్చయ్య చౌదరి.అన్నారు. సమాజమునకు సేవ చేసే దయార్ధ హృదయం, ప్రతి ఒక్కరిలో ఉండాలని డాక్టర్ పిచ్చయ్య సోదరి నిర్మల ,,అన్నారు .ఈ కార్యక్రమంలో జంపాల కుసుమకుమారి , చింతమనేని అప్ప మాంబ, జంపాల రాజ్యలక్ష్మి, రంగ మాంబ ,నిమ్మగడ్డ ధర్మారావు, తదితరులు ఉన్నారు.

# కొత్తపల్లి వెంకటరత్నం చౌదరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ





పొన్నూరు మేజర్ న్యూస్ : కీర్తిశేషులు కొత్తపల్లి వెంకటరత్నం చౌదరి మెమోరియల్ ట్రస్ట్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2022 -2023 సంవత్సరం నందు తెలుగులో హ అత్యధిక మార్కులు సాధించిన నూనె వెంకట దుర్గ, గోళ్ళమూడి జోరోనికా లకు పదివేల రూపాయల స్కాలర్షిప్తో పాటు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. కీర్తిశేషులు కొత్తపల్లి వెంకటరత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు కొత్తపల్లి రవీంద్రనాథ్ చేతుల మీదుగా స్కాలర్షిప్లను అందజేయడం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాస రావు అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవీం ద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాష అయినా తెలుగు భాష పట్ల మక్కువతో చదవా లని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు వారిలో దాగి ఉన్నా సృజనా త్మక శక్తి వెలికి తీసేందుకు మరిన్ని సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో కొత్తపల్లి రవీంద్రనా థ్ను రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యు రాలు జె.శివలక్ష్మి రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారు పల్లి శ్రీనివాసరావు సెక్రెటరీ బి రామారావు సీనియర్ రోటరీ సభ్యులు పాములపాటి రవీంద్ర నాథ్, గోగినేని రాధాకృష్ణ,ఎ ెలగా వెంకటేశ్వర రావు,జి ఎంఎస్ గుప్తా, శివరామకృష్ణ ,శ్రీనివాస్, ఎన్ మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాలు, పరిశోధనలకు విజ్ఞాన్ పెద్దపీట



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : యువతకు అత్యున్నత ఉద్యోగాలు కల్పించడం, వారిని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయడం, పరిశోధనలకు పెద్ద పీట వేయడం లాంటి సమున్నత లక్ష్యాలతో తాము ముందుకెళుతున్నామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ 2024-25 సంవత్సరానికి సంబంధించి బీటెక్, బీఫార్మసీ, బీబీఏ, బీసీఏ, బీఎస్సీ, బీఏ ఎల్ఎల్బీ, బీబీఏ ఎల్ఎల్బీ, బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఏ ఇంగ్లీష్, పీహెచ్డీ అడ్మిషన్ల (వీశాట్ - 2024) నోటిఫికేషన్ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ తాము బీటెక్లో అగ్రికల్చర్, బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మాటిక్స్, బయోమెడికల్, కెమికల్, సివిల్, సీఎస్ఈతో పాటు ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, బిజినెస్ సిస్టమ్స్, డేటాసైన్స్, ఐవోటీ, ఈసీఈ, ఈసీఈ-వీఎల్ఎస్ఐ, ఈఈఈ, ఫుడ్ టెక్నాలజీ, ఐటీ, మెకానికల్, టెక్స్టైల్ టెక్నాలజీ, బీఎస్సీ అగ్రికల్చర్, బీఏ (ఎల్ఎల్బీ), బీబీఏ (ఎల్ఎల్బీ), బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, బీఫార్మసీ కోర్సులను అందజేస్తున్నామని చెప్పారు. బీటెక్, బీఫార్మసీ కోర్సులలో ప్రవేశాలకు తాము దేశవ్యాప్తంగా చేపట్టనున్న వీశాట్ ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా స్కాలర్షిప్లు పొందే అవకాశం కలదన్నారు.

**మార్చి 1 నుంచి నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రవేశ పరీక్ష**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్ దరఖాస్తులు గుంటూరు, విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్టణం, ఏలూరు, రాజమండ్రిలలోని అన్ని విజ్ఞాన్ సంస్థలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థులు యూనివర్సిటీ వెబ్సైట్ www.vignan.ac.in ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 1 నుంచి ఏప్రిల్ 30 తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలోనూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. వీశాట్-2024 దరఖాస్తును ఫిబ్రవరి 25 తారీఖులోగా పూర్తిచేయాలన్నారు. వీశాట్లో తొలి 50లోపు ర్యాంకులు సాధించిన వారికి 50శాతం, 51-200లోపు ర్యాంకుల వారికి 25 శాతం, 201-2000లోపు ర్యాంకులు సాధించినవారికి 10 శాతం ఫీజు స్కాలర్షిప్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మార్కులు, జేఈఈ, మెయిన్స్, ఎంసెట్ ర్యాంకుల ఆధారం గానూ ఫీజు స్కాలర్షిప్కు అవకాశం కలదు. ప్రతిభావంతులైన బీఫార్మసీ, బీబీఏ, బీసీఏ,బీఏ ఎల్ఎల్బీ, బీబీఏ ఎల్ఎల్బీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు చదివే విద్యార్థులు సైతం ఫీజుల్లో స్కాలర్షిప్ పొందొచ్చని చెప్పారు. అన్ని విభాగాల్లో 25 శాతం సీట్లను స్కాలర్షిప్ కింద కేటాయిం చామన్నారు. వీటిని పూర్తిగా ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తామని తెలిపారు. వీశాట్ పరీక్ష రాసిన వారికి బీటెక్ సీట్ల కేటాయిం పులో తొలి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

**పరిశ్రమలకు అనుగుణమైన సిలబస్**

తమ యూనివర్సిటీ ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను మారుస్తూ.. పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా సిలబస్ను కూర్చుతోందని వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. పాఠ్యాంశాలనన్నింటినీ ప్రయోగశాలలకు మరియు ప్రాజెక్టులకు అనుసంధానించడం, పరిశ్రమలకు తీసుకెళ్లి అవగాహన కల్పిస్తుండటం వల్ల విద్యార్థులకు బోధనను ఎంతో ఆసక్తిగా మార్చగలిగామని వెల్లడించారు. గత ఏడాది నుంచి ఆధునిక సాంకేతికాంశాలైన క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆప్ థింగ్స్, స్క్రిప్టింగ్ లాంగ్వేజ్, ఆర్టిఫిషియల్ నాలెడ్జి, రాపిడ్ ప్రొటోటైపింగ్, నానో టెక్నాలజీ, ఇమ్యునాలజీ, ఇమ్యునో ఇన్ఫర్మాటిక్స్ కోర్సులను బీటెక్తోపాటే విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు అత్యున్నత ఉద్యోగాలను అందిపుచ్చుకోగలరని తెలిపారు. గతేడాది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం అన్ని కోర్సుల్లో రూ.20 కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఇచ్చామన్నారు. వీటితోపాటు సామాజిక బాధ్యతగా భావించి తమ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ గత ఏడాది నుంచి 25 శాతం పీజు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్, డైరక్టర్ అడ్మిషన్స్ఈ ఏ. గౌరిశంకర్ రావు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రతిభ



మంగళగిరి మేజర్ న్యూస్: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకూ జరిగిన నేషనల్ లెవల్ ఇంటర్ ఇంజినీరింగ్ కళాశాలల క్రీడా పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం విద్యార్థులు విశేషమైన క్రీడా పటిమను చాటి బహుమతులు గెల్చుకున్నారు. విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రోప్ స్కిప్పింగ్ సింగిల్స్ బౌన్స్ పోటీల్లో ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ విద్యార్థి పి విష్ణువర్ధన్రెడ్డి మొదటి బహుమతిని గెల్చుకున్నాడు. అదేవిధంగా రోప్ స్కిప్పింగ్ స్పీడ్ స్ప్రింట్ లో ఇతను థర్డ్ ప్లేస్ను దక్కించుకున్నాడు. స్పీడ్ స్ప్రింట్ రిలే, డబుల్ డచ్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్లు రన్నర్స్ గా నిలిచాయి. టెన్నిస్ సింగిల్స్ వి. ప్రీతమ్ అద్భుతంగా ఆడి ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాడు. మహిళల వాలీబాల్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం జట్టు గుడ్లవల్లేరు జట్టుతో తలపడి రన్నర్స్ గా నిలిచింది. మహిళల బాస్కెట్బాల్ పోటీల్లోనూ ఎస్ఆర్ఎం జట్టుకు రెండో స్థానం లభించింది. వాలీబాల్ జట్టుకు భవిష్య, బాస్కెట్బాల్ జట్టుకు రూపాలి కెప్టెన్లుగా వ్యవహరించారు. సోమవారం సాయంత్రం జరిగిన క్రీడల ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు విజేతలకు ట్రోఫీలను, పతకాలను, నగదు పారితోషికాలను అందజేశారు. ఈ సందర్భంగా విశేషమైన క్రీడా ప్రతిభను చాటి విజేతలుగా నిలిచిన యూనివర్సిటీ విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, స్పోర్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మితాకుమారి, అబ్దుల్ మొహిమిన్, కోచ్ వంశీలు అభినందించారు. క్రీడా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలనీ వీసీ మనోజ్ విద్యార్థులకు సూచించారు.

# జగదీష్ హత్యకు కారకులైన ముద్దాయిలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



గుంటూరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు నాయీబ్రాహ్మణ యువకుడు సివిల్ ఇంజనీరు ఇంటూరి జగదీష్(24)ను అత్యంత కిరాతకంగా మూకుముడిగా దాడి చేసి హత్య చేసిన మోదుగుల రుద్రశేఖర్ రెడ్డి కలకోట మనోజ్ కుమార్ రెడ్డి నాగార్జున రెడ్డి నాగిరెడ్డి ముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి విశిక్షణా రహితంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా రెడ్డిపాలెం భవనవారిపాలెం గ్రామం నివాసి ఇంటూరి జగదీష్ సివిల్ ఇంజనీర్ గా ప్రస్తుతం హైదరాబాదులో జాబ్ చేస్తున్న తరుణంలో అదే గ్రామానికి చెందిన రుద్ర శేఖర్ రెడ్డి వాళ్ల ఆడవాళ్లపై అనుమానం వచ్చి ఒక పథకం ప్రకారం 19 తారీకు జగదీష్ ఉద్యోగం చేస్తున్న హైదరాబాద్ వెళ్లి అత్యంత దారుణంగా చిత్రహింసలు పెట్టి హత్య చేసిన సంఘటనలో భవనవారిపాలెం గ్రామంలో విషచాయాలు అలుముకున్నాయి. భవన వారి పాలెం రహదారిలో బాధ్యత కుటుంబానికి అండగా పెద్ద ఎత్తుగా పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించటమైనది. ధర్నా కార్యక్రమంలో తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ ముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, బాధ్యత కుటుంబానికి రక్షణ కల్పించాలని ఇలాంటి హత్యలు పునరావతం కాకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు ఒకరికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండ బలంతో కండబలముతో కులాహంకారంతో అధికారం అడ్డుపెట్టుకొని ఇలాంటి అక్రమ హత్యలకు పాల్పడటం అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణ పై అక్రమ దాడులు హత్యలు అత్యాచారయత్నాలు అధికమవుతున్న దృశ్యం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాంటి రక్షణ చట్టాన్ని నాయి బ్రాహ్మణులకు వర్తింప చేయాలని నరసింహారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం ఇంటూరు సాంబశివరావు శివయ్య అన్నవరపు శ్రీనివాస్ కొండూరు శివశంకర్ పూర్ణచంద్రరావు సిహెచ్ రాము, ఎస్టి నాయకులు వెంకటేశ్వర్లు శాంత కుమారి మైనార్టీ నాయకులు ఎస్.కె కరిముల్లా రహీము భాజీ సుభాని, జి ఆనందరావు అన్నమయ్య నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారిలో ఉన్నారు.

## పాస్టర్ కి స్థలాలు మంజూరు చేయాలి: నాగిరెడ్డి



నూజెండ్ల, మేజర్‌న్యూస్: వైయస్సార్ పాస్టర్స్ కాలనీ కార్యక్రమంలో మండల కన్వీనర్ నక్క నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల పాస్టర్స్ కి ఉప్పలపాడు పరిధిలో ప్రతి ఒక పాస్టర్ కి స్థలాలు మంజూరు చేయాలని నాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాస్టర్స్ అందరూ వైఎస్ఆర్ ప్రభుత్వం ద్వారా మాకు ఈ కాలనీ ఇస్తున్నందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పాస్టర్లు మాట్లాడారు అలాగే ప్రతి ఒక్క పాస్టర్ కూడా నిరుపేద కుటుంబంలో ఉంటున్నారు కనుక పాస్టర్స్ అందరూ దైవ ఆశీస్సులు కలిగిన వారు గనుక వారం దరు కూడా స్థలాలు ఇచ్చి వారి కూడా గృహ నిర్మాణా లు చేయాలని ఆశించిన ముఖ్యమంత్రి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పాస్టర్స్ తెలియపరి చారు కార్యక్రమంలో పాస్టర్స్ అందరూ నియోజకవర్గ పాస్టర్లు అందరూ కలిసి పాల్గొనడం జరిగింది.

## పాఠశాలకు ఇన్వర్టర్ విరాళం




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:ముప్పాళ్ళ కేజీబీవీ పాఠశాలకు సత్తనపల్లి కి చెందిన షేక్ సుభాని వారి మిత్రమండలి కటకం వెంకట నాగ సర్వేశ్వరరావు-హైదరాబాద్, సహాయ సహకారంతో విద్యార్థుల పరీక్షల దృష్ట్యా పాఠశాలకు 20వేల రూపాయల విలువచేసే ఇన్వర్టర్ ను బుధవారం ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీ సుహర్లత సుభాని ని అభినందించారు. అంతేకాక ఇతరుల నుండి ఎలాం టి సహాయము ఆశించకుండా తన భార్య జ్ఞాపకార్థంగా జిల్లాలో ఉన్న ప్రతి కస్తూరిబా స్కూల్ కి తన వంతుగా ఎంతో కొంత సహాయపడుతూ ఉన్నారని తెలిపారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధి తన బాధ్యతగా ముం దుకు వెళ్తున్న సుభాని ని అభినందిస్తున్నామని, విద్యా ర్థుల అవసరార్థాలు గమనించి ముందుకు వెళ్తున్న సుభాని ఇంకా భవిష్యత్తులో సహకారాలు అందిం చాలని అన్నారు. ఈ సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడు తూ అడిగిన వెంటనే పాఠశాలకు ఇన్వర్టర్లు అందిం చిన సుభాని మంచి ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. సుభాని ని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక






రెంటచింతల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక యుటిఎఫ్ ఆఫీసులో జరిగిన సమావేశంలో ఎన్నికలు జిల్లా పరిశీలకులుగా జిల్లా కార్య దర్శి డి కాంతారావు, ఈ అశోక్ కుమార్ ఆధ్వ ర్యంలో యుటిఎఫ్ నూతన కార్యవర్గ శాఖ ఎన్నుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులుగా కే వెంకటేశ్వరరావు , అధ్యక్షులుగా సిహెచ్ నాసరయ్య, ప్రధాన కార్యదర్శిగా పి సుదర్శనం , సహాయ అధ్యక్షులు పి రామకృష్ణ, ఆర్థిక శాఖ కార్యదర్శి జి రామాచారి, తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు.

# 24, 25వ వార్డులలో జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: బుధవారం పట్టణంలోని 24, 25వ వార్డులలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలం టే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు పాల్గొన్నారు. వార్డులలోని ప్రతి ఇంటికి వెళ్లి జగన్ నాలుగేళ్ల పాలనలోని అమలు పరిచిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి అందిన ప్రభుత్వ పథ కాల గురించి వివరించారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చిన్న ఏసోబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందని, రాష్ట్రానికి మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, అలాగే మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంక టరామిరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురా మిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరు నరసిం హారావు, పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివా సరావు, భూదాల మరియమ్మ పార్టీ నాయ కులు కరిముల్లా, ట్రాక్టర్ కరిముల్లా, సీలిం గ్ భాష, వార్డు వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద ఆక్రమణ వివాదం



మాచర్ల, మేజర్‌న్యూస్: చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రహరి గోడ చివరి భాగంలో ఉన్న బురుజులో కొంత భాగాన్ని ప్రక్కన ఇంటి నిర్మాణం చేస్తున్న వ్యక్తి కూల్చటంతో బుధవారం వివాదం జరిగింది. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, ఈఓ సాంబశివరావు ఈ విషయంపై వెంటనే స్పందించి పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నాగేశ్వరరావు విలేఖరులతో మాట్లాడు తూ దేవాలయ ప్రహరిని అనుకుని ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం చేస్తున్నాడని వివరించారు. అతని స్థలానికి అనుకుని ఉన్న దేవాలయ బురుజు కొంత భాగాన్ని అతను కూల్చినట్లు తెలిపారు. ఈ ఘటనపై పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు అతనిని పిలిపించి కూల్చిన భాగాన్ని యధావిధిగా కట్టుబడి చేయాలని అతనిచే ఒప్పందం చేయించి పంపినట్లు నాగేశ్వరరావు తెలిపారు. చెన్నకేశవ స్వామి దేవాలయానికి ఎంతో చరిత్ర ఉన్నదని, పురాతన దేవాలయం కావటంతో కొన్ని భాగాలు శిధిలావస్థకు చేరుకుంటున్నట్లు తెలిపారు. ఇదే అదునుగా చూసుకుని కొందరు ఆక్రమణదారులు దేవాలయాలకు చెందిన ఆస్థులను ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్నారు.

## ఓటర్ల జాబితా పరిశీలన



నాదెండ్ల , మేజర్‌న్యూస్: మండలంలోని సాతులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ మం డలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్య నారా యణ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ లిస్టులను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతితో పుట్టిన వైఎస్ ఆర్సిపి పార్టీ దొడ్డిదారిలో గెలవాలని దొంగ ఓట్లని చర్చే కార్యక్రమం చేపట్టింద న్నారు. కాబట్టి ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ఓటర్ లిస్టుపై ప్రత్యేక దృష్టి సారించి దొంగ ఓట్లు ఉంటే వాటిని బి.ఎల్.ఓ ల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అలాగే అర్హులుగా ఉండి ఎవరైనా ఓటు చేర్చక పోతే అలాంటి వారిని గుర్తించి వారికి ఓటు హక్కు వచ్చే విధంగా ఫామ్ సిక్స్ లు పెట్టించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## విద్యా బోధన అంతంత మాత్రమే



ఈపూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఈదర రాధిక ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారు చేసిన అభివృద్ధి కార్యక్రమా ల గురి ంచి వివరించారు. ఎంఈఓ రామ తులసి విద్యాశాఖ గురించి మాట్లాడుతుండగా జడ్పీటీసీ టి చౌదయ్య కలు గజేసుకుని మండలంలోని పాఠశాలల్లో విద్యా బోధన అంతంతమాత్రంగానే ఉందని అన్నారు.ప్రభు త్వం విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం టున్నప్పటికీ కింది స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వలన పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఆ స్థాయిలో బోధన జరగడం లేదన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం అధి కారులు, సిబ్బంది, ఎంపీడీఓ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ గోలి భాగ్యలక్ష్మి, ఈపూరు సొసైటీ చైర్ పర్సన్ బొల్లా రాధాకృష్ణ, మం గళూరు సొసైటీ చైర్పర్సన్ జానయ్య,, కొచ్చర్ల సర్పంచ్ కోపెల దేవరాజు,ఎంపీపీ, ఎంపీటీసీ లను, సర్పం చులను శాలువతో సత్కరించారు. ఈ సమా వేశంలో ఎంపీడీవో ఏవి రంగనాయకులు, తాసిల్దార్ ఏవి సుధాకర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నా రు.

## యూటీఫ్ దుర్గి మండల అధ్యక్షులుగా కె.దుర్గ ప్రసాద్



దుర్గి, మేజర్‌న్యూస్: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దుర్గి మండలం నూతన కార్యవర్గం ఎన్నిక మాచర్ల యుటిఎఫ్ ప్రాంతీయ కేంద్రం లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ పలనాడు జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్ హాజరయ్యారు అలాగే ఈ ఎన్నికను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లు అయినా ఏ. శ్రీనివాసరావు, ఏ.నాసర్ రెడ్డి, ఆయేషా సుల్తానా మేడం గారి సమక్షంలో జరిగిన దుర్గి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గాఅధ్యక్షు లుగా కే.దుర్గాప్రసాద్ ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎన్. రాధాకృష్ణమూర్తి , సహా అధ్యక్షులుగా ఆర్.అమర లింగేశ్వర రావు సహాధ్యక్షురాలుగా కే.లీలావతి, ప్రధాన కార్యదర్శిగా ఈ. రాంబాబు, కోశాధికారిగా ఎం. రంగయ్య అలాగే జిల్లా కౌన్సిలర్స్ గా వై.ఏడుకొండలు, టీ.శ్రీనివా సరావు, ఎ.రమేష్, కె.రాధిక గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్సులుగా కే.శ్రీను నాయక్ ఎం.శివయ్య, దుర్గ శ్రీనివాసరావు, వై.సుబ్బారావు జి.శ్రీనివాసరావు, జుబేరియా బేగం, వి.మమత గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటిఎఫ్ పలనాడు జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరితో ఉంది సిపిఎస్ రద్దు చేస్తానని దాని బదులు జిపిఎస్ తెచ్చారు ఈ జిపిఎస్ రద్దు చేసే వరకు యుటిఎఫ్ పోరాటం ఆపదని తెలిపారు. ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేస్తుంది అని తెలిపారు ఈ వేధింపులను ఆపకపోతే భవిష్యత్తులో ఇబ్బంది పడాల్సినటువంటి అవసరం ఉందని గుర్తు చేస్తున్నాను. నవంబర్ 26వ తేదీ ఆదివారం యుటిఎఫ్ పలనాడు జిల్లా కౌన్సిల్ సభ విజయవంతం చేయాలని మాచర్ల ప్రాంతీయ కేంద్రం నుండి యుటిఎఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎక్కువమంది హాజరై ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:యూ.టీ.ఎఫ్ మాచర్ల మండల నూతన కార్యవర్గాన్ని మంగళ వా రం ఎన్నుకున్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షుడిగా కె.శ్రీని వాసరాజు, ప్రధాన కార్యదర్శిగా కె. కేశవరెడ్డి, గౌరవ అధ్యక్షునిగా కే.వి నారాయణ, ఉపాధ్యక్షునిగా వి. బాలాజీ నాయక్, సహాధ్యక్షురాలిగా కె. సుమతి, కోశా ధికారిగా ఎస్.కె. ఖాధర్ వలీ, మహిళా కార్య దర్శిగా చిన్న కుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమము జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శులు నాసరరెడ్డి, శ్రీనివాసరావు, ఆయే షా సుల్తానా, రాష్ట్ర కౌన్సలర్ శాంతాబాయి, పట్టాభి రామా రావు అధ్యక్షతన జరిగినది. నూతన కార్యవర్గ సభ్యుల ను యుటిఎఫ్ నాయకులు టీచర్లు అభినందించారు.

## కాంపౌండర్స్, నర్సుల సమస్యలపై రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకి వినతి పత్రం అందజేత



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: కాంపౌండర్స్, నర్సుల సమస్యలపై పోరాటం చేయాలని బుధవారం రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకి ఆంధ్రప్రదేశ్ కాంపౌండర్, నర్సుల అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగే శ్వరరావు వినతి పత్రం అందజేసారు. ఒంగోలు సాధి కార యాత్రకు వెళుతున్న కృష్ణయ్య ఎన్నార్టీ సెంటర్లో కొంతసేపు ఆగారు. ఈ సందర్భంగా వినతి పత్రం అంద జేశారు. రాష్ట్రంలో వివిధ ప్రైవేట్ ఆసుపత్రిలల్లో దాదా పు ఏడు లక్షల పైచిలుకు కాంపౌండర్, నర్సులుగా పనిచే యడం జరుగుతుందని. ఆసుపత్రుల యాజమాన్యం వెట్టి చాకిరి చేయించుకుంటూ, అమానుషంగా ప్రవర్తిస్తు న్నారని. అడిగితే ఉద్యోగం నుండి తొలిగిస్తు న్నారని ఆ పత్రంలో పేర్కొన్నారు. క కనీస భద్రత కల్పించాలని వారు కోరారు. ఆసుపత్రులలో కాంపౌండర్ ,నర్సులుగా కొన సాగే వారందరూ బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనారిటీ వారే ఉన్నారన్నారు. ప్రాణాంతకమైన జబ్బులు వచ్చిన వారి ప్రాణాలకు తెగించి సేవ చేసే వారే కాంపౌండర్, నర్సులు అన్నారు. అందుకు కరోనా సమ యమే ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ప్రభుత్వాలు సదుపా యాలు కల్పించలే దని, కాంపౌండర్స్, నర్సులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ ఏడు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ కృష్ణయ్య కి అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి వెంకట్ , మార్టూరు శ్రీనివాసరావు, బొప్పూడి నాగరాజు, నరసింహారావు, రాజశేఖర్ , లక్ష్మణ్ , మొహిద్దీన్ , ఏడుకొండలు, రాజు, అశోక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నమయ్య సంకీర్తనల ఉచిత శిక్షణ తరగతులు



తెనాలి,మేజర్ న్యూస్ : స్థానిక బోస్ రోడ్ లోని శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామిదేవస్థానంనందు,అన్నమయ్య సంకీర్తన ఉచిత శిక్షణ తరగతులు శ్రీవెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన బృందం కొండపి వసుంధర ఆధ్వర్యం లో బుధవారం నిర్వహించారు.ఈ శిక్షణ తరగతుల్లో లక్కరాజు కనకదుర్గ, మాజేటి వాసవి,అందె రాజేశ్వరి,అందెతన్మయి,లక్ష్మీరజిని,కారంపూడి రమాదేవి, మారా లలితకుమారి,15 మంది అన్నమయ్య కీర్తనలు శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమస్త కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు, సభ్యులు అందెబాల చంద్రమౌళి పర్యవేక్షించారు.

## ఒకటవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



తెనాలి,మేజర్ న్యూస్:పట్టణంలోని ఒకటవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి,యూనిట్ ఇన్చార్జ్ ఈదర వెంకట పూర్ణ చంద్,తెలుగుదేశం నాయకులు కన్నెగంటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వార్డు ప్రజలకు చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన సంక్షేమంతో పాటు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సంక్షేమంతో కలిపి వారికి షూరిటీ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఒంపుగల్లా సుమంత్, రమేష్, మహేష్, యోహాన్, మదన్ దత్తు, కిడ్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బహిరంగంగా మద్యం సేవించడం నేరం : ఎస్ఐ వెంకటేశ్వర్లు



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చార్యలుంటా యని ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు అన్నారు.రూరల్ మండలంలోని బుర్రిపాలెం,చినపరిమి డొంకల్లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరిని తాలూకా పోలీసులు అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చార్యలుంటాయని అన్నారు.

## నూతన వధూవరులకు నారా లోకేష్ పెళ్లి కానుక అందజేత



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం పరిధిలోని చిలువూరు గ్రామం కు చెందిన వలపర్ల శ్రీనివాసరావు కుమార్తె శ్రీలక్ష్మి వినయ్ లకు నారా లోకేష్ పంపిన పెళ్ళికానుకను బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెమలికంటి అబ్రహం, మేళం ఆనంద్ ,మోహన్, కంచర్ల కోటేశ్వరరావు,, ఏడుకొండలు సిపిఎం నాయకులు పిల్లి అంకాలరావు, గుమ్మడి శ్రీకృష్ణ ,లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం జనసేన నాయకులు మోసపూరిత వాగ్దానాలు ప్రజలు నమ్మరు.కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టక్కు టమారా బ్యాచ్ తెలుగుదేశం జనసేన నాయకులు వచ్చి మోసపూరిత వాగ్దానాలు చేస్తారని వారిని నమ్మవద్దని అభివృద్ధి సంక్షేమం అందించిన జగన్ మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించు కుందామని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ సూచించారు మేడికొం డూరు మండలం డోకిపర్రు లో బుధవారం జరిగిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ రాష్ట్రంలో ప్రతి గడపకు ఆయన సంక్షేమాన్ని అందించారని చెప్పారు సంక్షేమానికి రెండు లక్షల 34 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశారని తెలియజేశారు అదే విధంగా పేదలకు 31 లక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వట మే కాకుండా 22 లక్షల ఇళ్లను పూర్తి చేశారని తెలియజేశారు తమ ప్రభుత్వం ఏదో చేసిందని టీవీలో మైక్‌లో ప్రచారం చేసుకోలేదని కళ్ళకు కట్టినట్టు సంక్షేమాన్ని అందించామని వాటిని సంక్షేమ బోర్డుల ద్వారా ప్రకటిస్తున్నామని వెల్లడించారు పాదయాత్రలో చేసిన వాగ్దానాలు అన్నింటిని అమలు చేశారని తెలియజేశారు పుట్ట పోయే బిడ్డ దగ్గర నుండి వృద్ధుల వరకు అందరికీ ఏది కావాలో అది అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు గర్భంలోనే ఉండగానే తల్లి ఎటువంటి ఆహారం తీసుకోవాలి ఏఏ మందులు వాడాలి అనేది వైద్య సిబ్బంది ద్వారా మహిళలకు తెలియజేయడమే కాకుండా వారు వైద్యశాలలో చేరి ప్రసవించిన తర్వాత ఇంటికి చేరేవరకు కంటికి రెప్పలా సిబ్బంది చూస్తున్నారని తెలియజేశారు వారికి కావలసిన అన్ని సౌకర్యాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ కలుగులో ఉన్న ఎలుకల్లా హైదరాబాదులో ఉండే తెలుగుదేశం జనసేన నాయకులు బయటకు వచ్చి అన్ని ఫ్రీ అని చెబుతారని విమానాలు ఎక్కిస్తామని ఉచితంగా బస్సు ప్రయాణం అని ఇంటికి కారు అని ఇంకా అమలు కాని వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేస్తారని వారి మాటలు నమ్మవద్దని కత్తెర సురేష్ కుమార్ సూచించారు రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమంగా నిలబెట్టిన జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పాలిస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు అందించాలన్నారు ఇటు వంటి ముఖ్యమంత్రిని గెలిపించుకుందామా లేక ఎన్నికల సమయంలో వచ్చిన నాయకులకు ఓటు వేద్దామా ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు కార్యక్రమంలో జడ్పిటిసి కందుల సిద్దయ్య ఎంపీపీ మన్నవ స్వప్న మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి వంశీకృష్ణ జె సి ఎస్ కన్వీనర్ అబ్బాస్ ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు

## భవిష్యత్తు గ్యారెంటీ విజయవంతంతో వైసీపీ నేతల్లో వణుకు - మన్నవ మోహనకృష్ణ



గుంటూరు, మేజర్ న్యూస్ : టీడీపీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసిన వైసీపీ నేతలు తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనే భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, వైసీపీ ప్రభుత్వ అసత్య ఆరోపణలను తిప్పికొడుతూ న్యాయస్థానం తీర్పులివ్వడం, ఓటర్ లిస్టు అక్రమాలపై టీడీపీ నేతలు ఢిల్లీలోని సీఈసీకి ఫిర్యాదు చేయడం, కరువు, రోడ్ల దుస్థితి వంటి ప్రజా సమస్యలపై నిలదీస్తుండడంతో.. మతిచలించి వైసీపీ నేతలు మీడియా ముందుకు వచ్చి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. చంద్రబాబునాయుడు బెయిల్ ఆర్డర్‌లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొట్టిన చెంపదెబ్బలకు ఫ్యాన్ రెక్కలు ఇరిగి ఉక్కపోతతో వైసీపీ విలవిలలాడుతోందన్నారు. చంద్రబాబు బెయిల్‌ను జీర్ణించుకోలేకే సజ్జల రామకృష్ణా రెడ్డి కడుపు మంటతో ప్రెస్ మీట్ పెట్టి అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ... ప్రజల డేటాను దొంగలించిన దొంగలే నేడు దొంగ దొంగ అని అరవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల మంది వాలెంటీర్లతో గడపగడపకు వెళ్లి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వైసీపీ బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. ఒకే డోర్ నెంబర్‌తో పదుల సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేసుకుంటున్న నీచమైన చరిత్ర జగన్ రెడ్డిదేనన్నారు. దొంగ ఓట్లలో జగన్ రెడ్డి పీహెచ్ డీ సాధించారని, తిరుపతి, కుప్పం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన జగన్‌రెడ్డి... రానున్న సార్వత్రిక ఎన్నికల్లోను ఇదే పద్ధతిని అవలంభించాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. గడపగడపకూ అంటూ జగన్‌రెడ్డి ముఠా ఇళ్లకు వెళ్తే.. ప్రజలు చీపుర్లతో చీత్కరిస్తుంటే.... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మోహనకృష్ణ పేర్కొన్నారు. నాలుగున్నరేళ్లుగా జగన్‌రెడ్డి పాలనలో పడుతున్న అవస్థల్ని ప్రజలు పూసగుచ్చి వివరిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే డేటా చౌర్యం అంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారానికి తెరలేపడం దుర్మార్గమన్నారు. డేటా చోరీ చేస్తున్నది వైసీపీ నాయకులేనని, వాలంటీర్ల ద్వారా ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీని పెట్టి కుటుంబ వివరాలు, వారి ఆర్థిక మూలాలు, ఇతర వివరాలన్నీ సేకరించడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో జగన్ రెడ్డి ఇచ్చిన మేనిఫెస్టోలోని ఒక్క హామీనైనా పక్కాగా అమలు చేశారా? మద్యనిషేధం, ప్రత్యేక హోదా, జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు, పెన్షన్ల పెంపు వంటి ప్రతి హామీపైనా మాట తప్పి మడమ తిప్పి ప్రజల్ని దగా చేయడం వాస్తవం కాదా? బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పే మేనిఫెస్టోలోని ఎన్ని హామీలు పక్కాగా అమలు చేశారో చెప్పే ధైర్యం వైసీపీ నేతలకు ఉందా? అని మన్నవ మోహనకృష్ణ సవాల్ విసిరారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు న్యాయస్థానాల్లో నిలబడలేదని, తప్పుడు కేసులతో ఏదోరకంగా చంద్రబాబుని ప్రజల్లోకి వెళ్లకుండా చేయాలనుకున్న జగన్‌రెడ్డి కుట్రలు.. కుతంత్రాలకు హైకోర్ట్ చెక్ పెట్టిందనే చెప్పాలన్నారు. న్యాయస్థానం తీర్పు ధర్మానికి అనుకూలంగా వచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం గ్రహించాలన్నారు. తప్పుడు కేసులు..అక్రమ అరెస్టులతో చంద్రబాబుని, ఇతర టీడీపీ నేతల్ని ఏరకంగా జగన్‌రెడ్డి ఇబ్బంది పెడుతున్నాడో ప్రజలు గమనించాలని మన్నవ మోహనకృష్ణ కోరారు.

## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు




పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు పట్టణం లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం విద్యార్థులకు ఉచిత మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. సిరి డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి 500 మంది విద్యార్థులకు దంత వైద్యులు దంత వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ఎఫ్ఎన్ భాషా, డీన్ సోమశేఖర్ మాట్లాడుతూ స్కూళ్లలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఈ దంత వైద్య శిబిరంలో సిరి డెంటల్ వైద్యులు డాక్టర్. నవ్య, డాక్టర్. బ్లెస్సి, మేనేజర్ జగదీష్, శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా డ్రైన్లలో కెమికల్ స్ప్రేయింగ్ పనులు పూర్తి చేయాలి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు డ్రైనేజీ డివిజన్ పరిధి లో డ్రైన్లలో ప్రారంభించిన కెమికల్ స్ప్రేయింగ్ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని పొన్నూరు డ్రైనేజీ డివిజన్ డిఈఈ ఐ.ధనలక్ష్మి బుధవారం కాంట్రాక్టర్లను కోరారు. ఈ పనులను పూర్తి చేసేందుకు ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్( ఓ అండ్ ఎం) నిధులు 68 లక్షలు మంజూరు అయ్యా యని ఆమె తెలిపారు. ఇప్పటి మేజర్ డ్రెయిన్ మేర పనులు పూర్తయ్యా యని చెప్పారు. ఈస్ట్ తుంగభద్ర, తుంగభద్ర, తెనాలి డ్రైన్లలో లో పనులు చివరి దశకు వచ్చాయని వివరించారు. మీడియం మురుగు కాల్వలైన యాజలి మురుగు కాలువ 85 శాతం, కొండేరు 55 శాతం, పెద్దపల్లి1,2 మురుగు కాలువలు 80 శాతం మేర కెమికల్స్ స్పెలింగ్ పనులు పూర్తయ్యాయని డి ఈ ధనలక్ష్మి తెలియజేశారు. రబీ సీజన్ తర్వాత మురుగు కాలువల్లో పూడికతీత పనులు, కట్టలు పటిష్టం చేసే పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. నిధులు మంజూరై టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని వివరించారు.

# నాసిరకం రోడ్ల మరమ్మతులను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



పొన్నూరు మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం మనీ తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. పొన్నూరు పట్టణంలోని అధ్వానంగా ఉన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలు ప్రకారం 10 అంగుళాల మందాన రోడ్డు వేయవలసి ఉండగా స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య బినామీ కాంట్రాక్టర్ 10 అంగుళాలు రోడ్డుకు బదులుగా 6 అంగుళాలు రోడ్డు మాత్రమే వేయడం జరిగిందని వారు ఆరోపించారు. మున్సిపల్ అధికారులు సైతం పట్టించు కోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు . మాజీ ఎమ్మెల్యే సం గం డైరీ చైర్మన్ ధూళి పాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వేస్తున్న రోడ్ల పరిశీలనకు వెళ్ళ డమ్ జరిగిందన్నారు .ధూళి పాళ్ళ నరేంద్ర కుమార్ గత వారంలో ఈ రోడ్డును పరిశీలించి రోడ్డు వేయ డంలో జరిగిన అవకతవకల పై ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో ఇప్పుడు హడా వుడిగా మున్సిపల్ అధికారులు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర పాడైన రోడ్డుపై మరల 4 అంగుళాల రోడ్డు వేయటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అండదండలు ఉన్నాయని ఏం చేసినా అడిగేవాళ్లు లేరని గతంలో ఇసుక బదులు డస్ట్ వాడటం మూలాన రోడ్లు నాసిరకంగా వేయటం వలన రోడ్లు దెబ్బతిని కంకర బయటపడటం జరిగిందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలిపారు. ఇప్పటికైనా రోడ్లు నిబంధనలకు విరుద్ధంగా వేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమములో పొన్నూరు పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మరియు బండ్లమూడి బాబురావు, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ మరియు ఎద్దు సోంబాబు, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, మాజీ కౌన్సిలర్లు తానికొండ లక్ష్మీ నారాయణ చౌదరి, అనిశెట్టి వీరబాబు, శిలార్ బాషా, మహమ్మద్ గౌస్, నాయకులు బాజీ సాహెబ్, తోట ప్రసాద్, తోటకూర నరేష్,కరీముల్లా బాజీ, కత్తుల రవికిరణ్, కొండవీటి సుబ్రహ్మణ్యం, సౌపాటి వెంకటరావు, పురం భానుమూర్తి, పండు, కలాం, చలంశెట్టి సీతారామయ్య పాల్గొన్నారు.

# సెయింట్ జోసఫ్ బిఇడి కళాశాలలో 'గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ పై ఉపాధ్యాయులకు సదస్సు



గుంటూరు మేజర్ న్యూస్ : స్థానిక సాంబశిన పేట లోని సెయింట్ జోసఫ్ మహిళా కళాశాలలో "ఉపాధ్యాయులకు గైడెన్స్ మరియు కౌన్సెలింగ్ టెక్నిక్ అందించుట" అనే అంశంపై సదస్సు జరిగింది. సభకు అధ్యక్షత వహించిన కళాశాల కరస్పాండెంట్ డా. సిస్టర్.థెరిస్సమ్మ మాట్లాడుతూ సదస్సు నిర్వహిస్తున్న ఆవశ్యకతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ స్వరూపరాణి సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. ముఖ్య అతిథిగా ప్రొవెన్షియల్ సుపీరియర్ డా.సిస్టర్, ట్రీగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కార్రోజర్ ప్రతిపాదించినట్లుగా, హ్యూమనిస్ట్ సైకాలజీలో భాగంగా విద్యార్థి కేంద్రీకృతమైన విధానంలో ప్రతి మనిషి మంచివారని, వారిలో' ఎదిగే కొద్దీ వచ్చే వ్యతిరేక భావాలను గుర్తించి వాటిని అధిగమించేలా ఉపాధ్యాయులు సహాయపడాలన్నారు. ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార కమీషనర్ శామ్యూల్ జోనారార్ధన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులను తీర్చి దిద టంలో ఎన్నో సవాళ్ళు ఎదుర్కొంటు న్న ఉపాధ్యా యులకు ఈ సదస్సు ఎంతో సహాయ పడుతుంద న్నారు. ఆచార్య నాగార్జునా విశ్వ విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ స్వారూపరాణి మాట్లాడుతూ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ నైపు ణాలు ప్రతి ఉపాధ్యాయుడు పెంపొ ందించు కొని సైకాలజిస్టుగా కౌన్సిలర్ మారితే పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఎన్నో మానసిక సమస్యలు అధిగమించవచ్చు అన్నారు.

# క్రాఫ్ సంస్థ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల అరికట్టడం పై అవగాహన కార్యక్రమం



తాడికొండ మేజర్ న్యూస్: తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామంలోని 2వ గ్రామసచివాలయంలో క్రాఫ్ సంస్థ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల అరికట్ట డం పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అధ్యక్షత వహించారు.జియస్ డెబ్యూ జిల్లా కో ఆర్డినేటర్ సరస్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. సియస్కే పద్మజ మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా మగ పిల్లలకు వివాహం జరిపించడం చట్ట రీత్యా నేరమని అలాంటి వివాహం జరిపించిన వారికి లక్ష్యరూపాయలు జరిమానా 2 సంవత్సరాల జైలు శిక్ష పడుతుంది అని ఇటువంటి వివాహాలు జరిపించిన పురోహి తులు, భజంత్రీలు,ఫాదర్, పెళ్లి పెద్దలు అందరూ శిక్షార్హులని తెలిపారు. ఆడ పిల్లలకు 18 సంవత్స రాలు నిండకుండా వివాహం జరిపిస్తే పుట్టే పిల్లలు బలహీనం గా ఉంటారని కావున తప్పనిసరిగా 18 ఏళ్ళు నిండే వరకు చదివించడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త లు, ఆశావర్కర్లు గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళుతున్న జడ్జిలకు ఘనంగా సత్కారం



పొన్నూరు మేజర్ న్యూస్ : పదోన్నతితో బదిలీ అవుతున్న పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సత్యకుమారి అడిషనల్ జూనియర్ జడ్జి షేక్ షరీఫ్ లను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎం సత్యకుమారి సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది విజయవాడ కోర్టుకు బదిలీ కాగా, అడిషనల్ జూనియర్ జడ్జిగా పనిచేస్తున్న షేక్ షరీఫ్ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది తెనాలి కోర్టుకు బదిలీ అయ్యారు .ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కల వర్ధన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సత్య కుమారి మాట్లాడుతూ పొన్నూరు కోర్టు లో పనిచేయడం తనకు సంతృప్తిని కలిగించిందన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు అందించిన తోడ్పాటును ఆమె కొనియాడారు. మండల సేవాధికార సంస్థ ద్వారా లోక్ అదాలత్ ఎన్నో కేసులను కక్షిదారులు వ్యయ ప్రయాసలకు లోను కాకుండా పరిష్కరించటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అడిషనల్ జూనియర్ జడ్జి షేక్ షరీఫ్ మాట్లాడుతూ పొన్నూరులో పనిచేయడం తనకు సంతృప్తిని కలిగించిందన్నారు. సీనియర్ సివిల్ జడ్జిగా మెరుగైన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పదోన్నతి పై వెళుతున్న ఎం.సత్యకుమారి ,షేక్ షరీఫ్ లను బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ అధ్యక్షులు నక్కల వర్ధన్ రావు సీనియర్ అడ్వకేట్లు జయరాజ్ , మక్బూల్ బేగ్, వట్టికూటి లీలా ప్రసాద్, షేక్ బాజీ సాహెబ్, తూమాటి రమేష్, డీకే, కోర్టు గుమస్తాలు సిబ్బంది మండల న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి నాగ వెంకట సాయి కుమార్ లోకదాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'గైడెన్స్ , కౌన్సిలింగ్ పై ఉపాధ్యాయులకు సదస్సు



గుంటూరు మేజర్ న్యూస్ : స్థానిక సాంబశిన పేట లోని సెయింట్ జోసఫ్ మహిళా కళాశాలలో "ఉపాధ్యాయులకు గైడెన్స్ మరియు కౌన్సెలింగ్ టెక్నిక్ అందించుట" అనే అంశంపై సదస్సు జరిగింది. సభకు అధ్యక్షత వహించిన కళాశాల కరస్పాండెంట్ డా. సిస్టర్.థెరిస్సమ్మ మాట్లాడుతూ సదస్సు నిర్వహిస్తున్న ఆవశ్యకతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ స్వరూపరాణి సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా ప్రొవెన్షియల్ సుపీరియర్ డా.సిస్టర్, ట్రీగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కార్రోజర్ ప్రతిపాదించినట్లుగా, హ్యూమనిస్ట్ సైకాలజీలో భాగంగా విద్యార్థి కేంద్రీకృతమైన విధానంలో ప్రతి మనిషి మంచివారని, వారిలో' ఎదిగే కొద్దీ వచ్చే వ్యతిరేక భావాలను గుర్తించి వాటిని అధిగమించేలా ఉపాధ్యాయులు సహాయపడాలన్నారు. ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార కమీషనర్ శామ్యూల్ జోనారార్ధన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులను తీర్చి దిదటంలో ఎన్నో సవాళ్ళు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులకు ఈ సదస్సు ఎంతో సహాయ పడుతుందన్నారు. ఆచార్య నాగార్జునా విశ్వ విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ స్వారూపరాణి మాట్లాడుతూ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ నైపుణాలు ప్రతి ఉపాధ్యాయుడు పెంపొందించుకొని సైకాలజిస్టుగా కౌన్సిలర్ మారితే పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఎన్నో మానసిక సమస్యలు అధిగమించవచ్చు అన్నారు.

# రబీ సీజన్లో రైతులు మినుము పెసర పంటలు వేసుకోవాలి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: మండలంలోని రైతులు రానున్న రబి సీజన్లో మినుము, పెసర పంటలు వేసుకోవాలని స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకటరామయ్య బుధవారం తెలిపారు. ఈ రబి సీజన్లో సాగునీరు విడుదల జరగదని ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా మొక్కజొన్న, జొన్న పంటల కు బదులుగా మినుము పెసర పంటలు చేసుకోవాలని ఆయన కోరారు. నీటి ఆధారం సౌకర్యం ఉన్న రైతులు జొన్న పంటలు మాత్రమే వేసుకోవాలని కోవాలని ఆయన సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి రానున్న రబీలో అధిక పంట దిగుబడులు సాధించాలని విజ్ఞప్తి చేశారు.

# స్వధార్ హోమును సందర్శించినఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కమలారెడ్డి



గుంటూరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కమలారెడ్డి బుధవారం గుంటూరు లోని స్వధార్ హోమును సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ ఉన్న మహిళలను పలకరించారు ఈ హోం కు రావడానికి గల కారణాలను వారిని అడిగి తెలుసుకున్నారు అందుతున్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు ఆసక్తి ఉన్నవారికి వారి వృత్తుల్లో ప్రోత్సహించాలని సూచించారు వసతులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో స్వధార్ సూపరిండెంట్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఒకవైపు రోడ్డును కబ్జాకీ యత్నిస్తూ ఆపై అసత్య ఆరోపణలు

**మాస్థలం కన్న ముందు పక్కన స్థలం కబ్జా చేయటానికి ప్రయత్నం**

**ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ (సత్యం)**

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఒకవైపు 33 అడుగులు రోడ్డు కబ్జాకు యత్నించి అడ్డంగా నిర్మాణం చేపడుతూ అనరానిమాటలు మా వాళ్ళని అన్న ఆ అమ్మాయి ఇప్పుడు తన మీద ఆరోపణలు చేయడం సరైనది కాదని నగరంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ(సత్యం) అన్నారు. కోగంటి సత్యం పై వచ్చిన ఆరోపణలపై ఆయన విచారం వ్యక్తం చేశారు. సితార సెంటర్ సమీపంలో ఓ స్థలం వివాదాల్లో తనను ఇన్వాల్ చేయడం పట్ల సత్యం బుధవారం వివాదాస్పద స్థలంలోనే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థలానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. తనవద్ద 60 వ, దశాబ్దాల క్రితం వున్న స్థలం కొనుగోలు ఆధారాలు విలేకరుకు చూపించారు. రోడ్డుని తనపై ఆరోపణలు చేసిన ఆ అమ్మాయే కబ్జా చేసి నిర్మాణం చేయడానికి వస్తే తాము స్పందన లో కంప్లైంట్ పెట్టామని పిర్యాదు నఖలు చూపించారు. రెవెన్యూ ఆఫీస్ లో ఎమ్మార్వో కీ ఇచ్చాము కోర్టు స్టే ఇచ్చిందన్నారు. పత్రికలలో రాసేటప్పుడు కొంచెం మమ్ములను కూడా సంప్ర దిస్తే బాగుండేదని తమవద్దున్న పక్కా ఆధారాలు ఉన్నా గాని తనపై నిరాధారమైన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. మేము ఎక్కడా కబ్జా చేసిందనేది లేదు మీరు ఎక్కడైనా విచారించుకోండి నా దగ్గర అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయని లేఔట్ పేపర్స్, డాక్యుమెంట్స్, మీడియా వారికీ చూపించారు. సర్వే నెంబర్ కూడా తేడా చూపిస్తున్న ఆమె ఆరోపణల్లో వస్తావాలు లేవన్నారు.

## వధూవరులకు నారా లోకేష్ పంపిన పెళ్ళికానుక అందజేత



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలో చావలి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి నారా లోకేష్ పంపిన పెళ్ళికానుక మరియు మంగళసూత్రం ను బుధవారం టిడిపి నేతలు అందజేశారు. నూతన వధూవరులు స్వరూప,ఆనంద్ లకు నారా లోకేష్ పంపిన పెళ్ళికానుక మరియు మంగళ సూత్రం ను అందజేసిన వారిలో టీడీపీ నాయకులు ఈపూరి బాబు (కోటయ్య),కాట్రగడ్డ మధుసూదనరావు, వడ్డేశ్వరం అబ్రహం,చావలి సురేష్ తదితరులు ల ఉన్నారు.

## పుట్టుకతోనే దూడలకు గేదెల ముర్రుపాలు తాగించాలి

**నిడుబ్రోలు ప్రభుత్వ పశు వైద్యశాల ఏడి డాక్టర్ కేశవరావు**



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పశువులు ఈనే సమయంలో పుట్టుకతోనే గంటలోపు దూడలకు మురుపాలు తాగించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని నిడుబ్రోలు ప్రభుత్వ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కేశవరావు బుధవారం తెలిపారు. ఈ ముర్రుపాలు దూడలకు అమృతం తో సమానమని చెప్పారు. పుట్టిన పది రోజుల్లో మొదటి డోసు కింద నట్టల నివారణ మందు వేయాలి . 40 రోజుల తర్వాత రెండవ విడత, 70 రోజుల తర్వాత మూడో విడత నట్టల నివారణ మందు గోడలకు వేయాలని ఆయన రైతులకు సూచించారు. పుట్టిన వెంటనే దూడల్లో ఆరు అంగుళాలు ఉన్న బొడ్డును కత్తిరించి టీ%శీ%చర్ అయోడిన్ అద్దినట్లయితే బొడ్డు వాపు నివారణ చేసుకోవచ్చున్నారు. దూడకు రోజుకు రెండు నుండి మూడు లీటర్ల పాలు తాగించినట్లయితే దూడ ఆరోగ్యం గా పెరుగుతుందన్నారు. పలు సందర్భాల్లో ఈయన తర్వాత మాయ వేయద న్నారు. మాయ వచ్చిన తరువాత మిగిలిన మాయ ఎనిమిది గంటల తర్వాత రాకపోతే పశువులకు తగిన వైద్యం చేయించుకోవాలని డాక్టర్ కేశవరావు సూచించారు. జనపకట్ట, పిల్లి పెసర వాడటం వల్ల పశువులు తిరిగి కట్టడం కొంతవరకు తగ్గించవచ్చు అన్నారు. పాలులో వెన్న శాతం కూడా పెరుగుతుం దన్నారు. పాడి పరిశ్రమపై రైతులు పశు వైద్యుల సలహాలు సూచనలు పాటించి అధిక పాల దిగుబడులు సాధించాలని డాక్టర్ కేశవరావు తెలిపారు.

## సీతారామపురంలో ప్రారంభానికి సిద్ధమైన గ్రామ సచివాలయం విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు









పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు మండలం సీతారామపురం గ్రామంలో లక్షలాది రూపాయలతో నిర్మించిన పలు ప్రభుత్వ భవన సముదాయాలతో నూతన శోభ రూపుదిద్దుకుంది. పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య సహకారంతో సీతారామపురం గ్రామంలో స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు కృషితో సుమారు రూ 65 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సా ర్ విలేజ్ హెల్త్ క్లినిక్, గ్రామ సచివాలయం నూతన భవనాల సముదాయం, డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తయ్యాయి. దీంతో సీతారామపురం గ్రామంలో వైసీపీ ప్రభుత్వం నూతన ప్రభుత్వ శాశ్వత భవనాల ప్రమాణానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం గ్రామ సచివాలయం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించటం వల్ల అరకొర సౌకర్యాలతో ఇరుకైన గదుల్లో గ్రామ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా స్థానిక గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామ సచివాలయం నూతన భవనాల నిర్మాణంతో విశాలమైన గదులు నిర్మాణం చేశారు. నూతన గ్రామ సచివాలయం సిబ్బంది స్థానికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దీనివల్ల సీతారామపురం గ్రామ పరిసర ప్రాంతాలలోని ప్రజల కు వైద్య ఆరోగ్య సేవలు చేరవకానున్నాయి. ఈ గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ భవన సముదాయాలు నూతన హంగులతో సరికొత్త శోభను అందిస్తున్నాయి. దీంతో ఈ గ్రామానికి లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఆస్తులు సమకూరాయి.

పొన్నూరులో ఎంతోకాలంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన సముదాయాలకు ప్రభుత్వ స్థలము అందుబాటులో లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా ఈ కళాశాల పొన్నూరు పట్టణం లోని శ్రీరామ మున్సిపల్ హైస్కూల్ పై అంతస్తులో నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వంలో కూడా పాలిటెక్నిక్ కళాశాల భవన సముదాలకు ప్రభుత్వ భూమి సమకూర్చాలని ప్రయత్నాలు జరిగాయి. కానీ ప్రభుత్వ స్థలము లేకపోవడంతో ఈ కళాశాలను ఇరుకైన గదుల్లో నిర్వహిస్తూ సిబ్బంది ఇక్కట్లు పడుతున్నారు. గత ప్రభుత్వంలో కూడా ఈ కళాశాల భవనాల సముదాయానికి దాతల ద్వారా స్థలము సేకరించాలని అధికారులు, అప్పటి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రయత్నాలు చేశారు. కానీ అప్పట్లో ఈ సమస్య కోరిక రాలేదు. స్థానిక ఎమ్మెల్యే రోశయ్య పట్టుదల, కృషితో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణంకు భూమిని విరాళంగా సేకరించాలని చేసిన ప్రయత్నాలు ఫలించాయి. సీతారామపురంకు చెందిన స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణ రావు తన తండ్రి దాసరి సుబ్బారావు పేరును ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కు నామకరణం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుమతి లభించింది. దాసరి నారాయణరావు భూమి 2.80 ఎకరాలు, ప్రభుత్వ భూమి1.20 ఎకరాలు సేకరించి కళాశాలకు అప్పగించారు. దీంతో త్వరలో రూ 8 కోట్లతో కళాశాల నూతన భవన సముదాయాల నిర్మాణం కు శంకుస్థాపన చేసేందుకు ఎమ్మెల్యే రోశయ్య, దాసరి నారాయణ రావు సన్నాహాలు చేస్తున్నారు. పొన్నూరు ,సీతారాం పురం గ్రామ ప్రజలు కళాశాల విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాలకు రూ 8 కోట్లు మంజూరు.. ప్రిన్సిపాల్ బి ప్రతాప్ రెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ 8 కోట్లు నిధులు మంజూరు చేసింది. టెండర్లు పూర్తి కాగానే శంకుస్థాపన అనంతరం పనులు ప్రారంభమవుతాయి. కళాశాల యాజమాన్యం తరపున నిధులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే రోశయ్య, స్థలదాత దాసరి నారాయణరావులకు ప్రిన్సిపాల్ ప్రతాపరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాల భాస్కర నగర్ రెండో వీధి కట్టనుంచి పున్నమి ఘాట్ రోడ్డుకు మెట్లు నిర్మించాలి

అమరావతి,సూర్య బ్యూరో ప్రతినిధి : స్థానిక భవానిపురం బాల భాస్కర్ నగర్ రెండో వీధి కట్ట నుంచి పున్నమి ఘాట్ రోడ్డు మీదకి మెట్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, మెట్లు నిర్మించేందుకు సహకారం అందించాలని జనసేన మైనార్టీ నాయకులు, నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) కు అక్కడి స్థానిక ప్రజలు విన్నవించారు. బుధవారం స్థానికుల విజ్ఞప్తి మేరకు గయాజుద్దీన్ ఆ ప్రాంతంలో పర్యటించారు. గతంలో కట్టమీద నుంచి మెట్లు కిందకు ఉండేవని, మెట్ల మీదనుంచి తమ రాకపోకలు సాగేవని స్థానిక ప్రజలు చెప్పారు. అయితే దాదాపు రెండేళ్ల క్రితం అక్కడి మెట్ల దారిని తొలగించారని నాటి నుంచి మెట్లు లేక పోవడంతో ఎగుడుదిగుడు రాళ్లపై నడవలేక మహిళలు, చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గయాజుద్దీన్ దృష్టికి తీసుకువచ్చారు. కట్ట మీద నుంచి పున్నమి ఘాట్ రోడ్డుకు దిగేందుకు వీలుగా మెట్ల కోసం తాము 40వ డివిజన్ కార్పొరేటర్ ఆంజనేయ రెడ్డి ని అడిగినా ఆయన పట్టించుకోలేదని, మీరు జనసేనకు ఓట్లు వేశారని చెబుతూ మెట్లు నిర్మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ కట్టపై నుంచి కిందకు మెట్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అయినా అధికారులు స్పందించకపోతే తన సొంత ఖర్చుతో మెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. అలాగే ప్రస్తుతం బాల భాస్కర్ నగర్ రెండో రోడ్డులో సిమెంటు రోడ్డు, సైడు కాలువలు వేస్తున్నారని, అయితే కాలవల కింద మంచినీటి పైపులైన్లు ఉండటం ఆందోళనకరమని అన్నారు. మంచినీటి పైపులైనులో మురుగునీరు కలవకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సీఎం జగన్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా మంగళగిరి వద్ద ఉన్న సి. కే. కన్వెన్షన్ సెంటర్ లో బుధవారం సాయంత్రం జరిగిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ కుమార్తె వివాహా వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి హాజరై వధూవరులు రేష్మా ప్రియాంక , అమోఘ్ సతీష్ గుత్తేదార్ లను ఆశీర్వదించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి

**రాష్ట్ర మైనారిటీ కాంగ్రెస్ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ**



దాచేపల్లి, మేజర్‌న్యూస్: మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికలలో గెలవాలని బిజెపి చూస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ కార్యదర్శి అన్నారుకరాలపాటి జాని అన్నారు. తెలంగాణలో ముస్లిం ఆర్గనైజేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆర్గనైజేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలే దన్నారు. 12 శాతం రిజర్వేషన్ల హామీని కూడా అమలు చేయలేదని తన స్వార్థ ప్రయోజనాల కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీలను అడ్డం పెట్టుకొని బిజెపి పార్టీతో లోపారిక గా మద్దతునిస్తుందన్నారు. హైదరాబాదులోని ఎంఐఎం పార్టీ స్వార్థ కోసం మైనార్టీలను మోసం చేస్తూ గడుపుకుంటున్నారు. బిఎస్ఆర్ పార్టీని ఎంఐఎం పార్టీని ఓడించాలని ముస్లిం మైనార్టీలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించా లన్నారు .ముస్లిం మైనార్టీలకు భరోసానిచ్చే ముస్లిం డిక్లరేషన్ చాలా గొప్పగా ఉందని ముస్లింలకు రాష్ట్రస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల కు భరోసా ఇచ్చేదిగా ఉందని కాంగ్రెస్ పార్టీని ముస్లిం మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఇదిలా ఉండగా,మత విద్వేషాలను రెచ్చగొట్టి మతాలను అడ్డం పెట్టుకొని పాలించే బిజెపి పార్టీతో లోపాకారిక గా మద్దతునిస్తూ హైదరాబాదులోని ఎంఐ ఎం పార్టీ తమ స్వార్థ కోసం తమ స్వార్థ ప్రయోజనాల కోసం మతాలను రెచ్చగొట్టి పార్టీలకు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన డిక్లరేషన్ మైనార్టీలకు భరోసానిచ్చేదిగా ఉందని ముస్లిం మైనార్టీ మేధావులు పెద్దలు కలిసి ముస్లింల ప్రయోజనాల దిశగా అనుసరించాల్సిన తీరుపై విపులంగా చర్చించి అంతర్జాతీయ రాష్ట్రస్థాయిలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆర్థిక విధానాలపై కాంగ్రెస్ వైఖరి ముస్లిములకు భరోసా ఇచ్చేటట్టుగా ఉందని ఈసారి తెలంగాణ రాష్ట్రంలోని ముస్లింలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నిర్ణయం తీసుకోవడం ఇప్పటికే ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడం హర్షనీయం కర్ణాటక రాష్ట్రంలో మొన్న జరిగిన ఎన్నికలలో ముస్లిం మైనార్టీ సోదరులందరూ కూడా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం జరిగింది అదే తరహాలో రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులందరూ కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తీసుకొని రావడానికి తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో కేంద్రంలో కూడా ముస్లిం సోదరులందరూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని సెక్యులర్ లౌకికవాదానికి కట్టుబడి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీని గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయటానికి చేయటానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాను.

## విద్యా బోధన అంతంత మాత్రమే



ఈపూరు మేజర్‌న్యూస్: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈదర రాధిక ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎంఈఓ రామ తులసి విద్యా శాఖ గురించి మాట్లాడుతుండగా జడ్పీటీసీ టి.చౌడయ్య కలుగ జేసుకుని మండలంలోని పాఠశాలల్లో విద్యాబోధన అంతంత మాత్రంగానే ఉందని అన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ కింది స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వలన పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఆ స్థాయిలో బోధన జరగడం లేదన్నారు. అనంతరం మండలపరిషత్ కార్యాలయం అధికారులు, సిబ్బంది, ఎంపీడీఓ,జడ్పిటిసి, వైస్ఎంపీపీ గోలి భాగ్యలక్ష్మి, ఈపూరు సొసైటీ చైర్ పర్సన్ బొల్లా రాధాకృష్ణ, మంగళూరు సొసైటీ చైర్పర్సన్ జానయ్య,, కొచ్చర్ల సర్పంచ్ కోపెల దేవ రాజు, ఎంపీపీ, ఎంపీటీసీలను,సర్పంచులను శాలువతో సత్కరించారు. సమావేశంలో ఎంపీడీవో ఏవి రంగనాయకులు, తాసిల్దార్ ఏవి సుధాకర్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: నవంబర్ 15న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వరికపూడిశెల ఎత్తిపోతల పనుల ప్రారంభించిన అనంతరం హెలిప్యాడ్ వద్ద నిర్వహించిన స్పందన కార్యక్రమములో మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగొప్పుల గ్రామానికి చెందిన కరీముల్ల కుమార్తె సయ్యద్ జాస్మిన్ తలసేమియా వ్యాదితో బాధపడుతున్న విషయం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తక్షణసాయం కింద రూ. 1,00,000 చెక్కును పంపించారు. లక్ష రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వై.యస్.అర్.సి.పి అధ్యక్షులు & పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బుధవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు.

## జగనన్న నువ్వే మా నమ్మకం



బొల్లాపల్లి మేజర్‌న్యూస్: జగనన్న నువ్వేమో నమ్మకం కార్యక్రమంలో రేమిడిచర్ల ప్రాంతంలో మండల ఎంపీపీ మండల కన్వీనర్ గ్రామ ప్రజలు అవినాష్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని జగన్ అన్న చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంత మేలు చేస్తున్నాయని ప్రతి విద్యార్థులకు అమ్మ ఒడి విద్య దీవెన కార్యక్రమాలు ముందు రోజుల బంగారు భవిష్యత్తు నిర్మాణం కొరకు జగనన్న చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలందరూ కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాకు నాలుగు నగర వనాలు మంజూరు: కేంద్రం ఉత్తర్వులు జారీ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

" పచ్చని చెట్లు... మొక్కలు, ఆహ్లాద మైన వాతావరణంలో ఏర్పాటు కానున్న పార్కులు... ఇలా ఒక్కో నగర వనానికి కేంద్రం నుండి రూ. 2కోట్లు విడుదల కానున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన.. "నగర్ వన్ యోజన " పథకం కింద పల్నాడు జిల్లాకు 4 నగర వనాలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన ఉత్తర్వులను కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ జారీ చేసింది. బుధవారం ఈ ఉత్తర్వులు ఆయా కార్యాలయాలకు చేరాయి.

ఈ "నగర్ వన్ యోజన " పథకం కింద ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని చెట్లు, మొక్కలు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్ పరికరాలతో కూడిన పార్కులు ఏర్పాటు కానున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్కో "నగరవనం" కోసం కేంద్రం రూ. 2 కోట్లు విడుదల చేయనుంది. మొదటి విడతగా ప్రతి "నగరవనం" కోసం అటవీ శాఖకు రూ. 1.4 కోట్లు విడుదల చేయనున్నారు.



**పల్నాడు జిల్లాలో మంజూరు అయిన "నగరవనాల" వివరాలు ఇవి.!**

పల్నాడు జిల్లాలోని మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణ పరిధిలో, వినుకొండ నియోజకవర్గం, వినుకొండ పట్టణ పరిధిలో, సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, దేవరంపాడు కొండ వద్ద, నరసరావుపేట నియోజకవర్గం, కోటప్పకొండ గిరి ప్రదక్షిణ వద్ద ఈ నగర వనాలు ఏర్పాటు కానున్నాయి. ఒక్కొక్క "నగరవనం" సుమారు 50హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్నట్లు ఆ ఉత్తర్వులు పేర్కొ న్నారు. ఒక్కొక్క హెక్టారుకు నాలుగు లక్షల రూపాయలు చొప్పున రూ. 2 కోట్ల వరకు మంజూరు చేయనున్నారు.

# రబీ సీజన్లో రాయితీపై విత్తనాల పంపిణీ

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కండేయరెడ్డి**

మాచవరం, మేజర్‌న్యూస్: రానున్న రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కండేయరెడ్డి అన్నారు. మాచవరంలో బుధవారం ప్రస్తుత సమస్యలు రైతుల యొక్క అవసరాల మీద చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు అవసరమైన విత్తనాలను రబి సీజన్ కు రాయితీపై అంద చేయటం జరుగుతుందని తెలియజేశారు. మాచవరం మండల సలహా మండలి చైర్మన్ సిహెచ్ సింగరయ్య మాట్లాడుతూ రైతులకు వ్యక్తిగతంగా టార్పాలిన్ పట్టలు ,తైవాన్స్ స్ప్రేయర్, వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై అందజేయాలని సలహా మండలి చైర్మన్ కోరారు. అలాగే రైతులు ఈ కార్యక్రమంలో కృష్ణానది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంటలకు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దారం అమ్ములమ్మ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో రైతులుకి అవసరమైన సరిపడా ఉంచేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

మండల వ్యవసాయ అధికారి కె.రామమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాము మోహన్,వట్టే రామి రెడ్డి,పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాసరావు మండల స్థాయి వేళా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



